కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 27, సెప్టెంబర్ 2025 16 పేజీలు





చెరుకు రైతులతో ఉన్నతాధికారుల ముఖాముఖి సమావేశం.. నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీని ప్రత్యక్షంగా పరిశీలించిన ఉన్నతాధికారుల బృందం.. ఉన్నతాధికారులకు పూలమొక్క అందించి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



## చక్కర కర్మాగారం ప్రారంభానికి

# ప్రభుత్వం సిద్ధం

2లో

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మెట్‌పల్లి, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట చక్కర కర్మాగారం పునః ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని,ప్రారంభానికి తగిన ఏర్పాట్లను,చెరుకు రైతులతో ముఖాముఖి చర్చ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ లు అన్నారు. ఈసందర్భంగా పునరుద్ధరణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ పరిశ్రమలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంజయ్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రటరీ వ్యవసాయ శాఖ రఘునందన్ రావు, డైరెక్టర్ ఆఫ్ షుగర్ ఇండస్ట్రీస్ సిహెచ్ నర్సిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం ముత్యంపేటలో మూతపడ్డ చక్కర కర్మాగారం సందర్శించిన అనంతరం, మెటుపల్లి మండలం లోని వేంపేట ఎస్వీ ఫంక్షన్ హాల్ లో చెరుకు రైతులతో ముఖాముఖి చర్చా కార్యక్రమం ఏర్పాటు చేశారు.

---



## స్థానిక సంస్థల ఎన్నికలు

# సమర్థవంతంగా నిర్వహించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: నిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియం లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు.

---

## ప్రతి విద్యార్థికి

# ఇంటర్మీడియట్ కీలకం



2లో

### అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలి

### పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాలి

### ఎల్లారెడ్డిపేట కళాశాలలో పీటీఎంకు హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ఎల్లారెడ్డిపేట, ప్రభాత వార్త ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ దశ చాలా కీలకమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్ టీచర్ మీటింగ్ (పీటీఎం) శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రతి విద్యార్థి పదో తరగతి ముగిసిన తర్వాత ఇంటర్మీడియట్ దశ కీలకమని స్పష్టం చేశారు. ఇంటర్ నుంచే ప్రతి సబ్జెక్టు పరిధి పెరుగుతుందని వివరించారు.

---

## స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేస్తూ

# ప్రభుత్వం జారీ చేసిన జీవో

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో ఉత్కంఠకు తెరదించిన ప్రభుత్వం



2లో

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు నెలకొన్న ఉత్కంఠతకు తెర దించుతూ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల జీవోను విడుదల చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. ఇదిలా ఉంటే శనివారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఎన్నికల సంఘం.. స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహణపై నిర్వహించనుంది.

### చక్కర కర్మాగారం ప్రారంభానికి

# ప్రభుత్వం సిద్ధం

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**చెరుకు రైతులతో ఉన్నతాధికారుల ముఖాముఖి సమావేశం**

**నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీని ప్రత్యక్షంగా పరిశీలించిన ఉన్నతాధికారుల బృందం**

**ఉన్నతాధికారులకు పూల మొక్క అందించి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట చక్కర కర్మాగారం పునః ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని,ప్రారంభానికి తగిన ఏర్పాట్లను,చెరుకు రైతులతో ముఖాముఖి చర్చ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ లు అన్నారు.ఈసందర్భంగా పునరుద్ధరణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ పరిశ్రమలు,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంజయ్ కుమార్,ప్రిన్సిపల్ సెక్రటరీ వ్యవసాయ శాఖ రఘునందన్ రావు,డైరెక్టర్ ఆఫ్ షుగర్ ఇండస్ట్రీస్ సిహెచ్ నర్సిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం ముత్యంపేటలో మూతపడ్డ చక్కర కర్మాగారం సందర్శించిన అనంతరం, మెటుపల్లి మండలం లోని వేంపేట ఎస్వీ ఫంక్షన్ హాల్ లో చెరుకు రైతులతో ముఖాముఖి చర్చా కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు తగిన ఏర్పాట్లను చేస్తుందని, ప్రభుత్వం చెరుకు రైతులకు ఇచ్చిన హామీ మేరకు చెరుకు ఫ్యాక్టరీని పునః ప్రారంభించడానికి కమిటీ సభ్యులు,ఉన్నతాధికారులతో ప్రత్యక్షంగా పర్యవేక్షి ంచడం జరిగిందని పేర్కొన్నారు.ఇప్పటివరకు ఫ్యాక్టరీ ప్రైవేట్ ఆదినంలో ఉండగా.. ప్రభుత్వం ఫ్యాక్టరీ పై ఉన్న రూ.172 కోట్ల బకాయిలు తీర్చిందని తెలిపారు.ఫ్యాక్టరీ పునః ప్రారంభించడానికి కావలసిన సాంకేతికంగా, స్థానికంగా ఉన్న సమస్యలపై అధికారులు ప్రభుత్వానికి నివేదించనున్నారని తెలిపారు. జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్పల్లి, కోరుట్ల, కథలాపూర్, జగిత్యాల మండలాలతో పాటు,నిజామాబాద్ జిల్లాలోని కొన్ని మండలాలు, నిర్మల్ జిల్లా లోని కొన్ని మండలాల రైతులకు చెరుకు ఫ్యాక్టరీ పునః ప్రారంభించడం వల్ల ఎంతో లబ్ధి చేకూరుతుందని తెలిపారు.ఇదివరకు చెరుకు రైతులు కామారెడ్డి లోని షుగర్ ఫ్యాక్టరీకి చెరుకు తరలించేవారని, తద్వారా రైతులపై రవాణా ఖర్చులు అధిక భారం అవుతున్న నేపథ్యంలో వరంగల్ డిక్లరేషన్ సభలో ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి ఫ్యాక్టరీ ప్రారంభించడానికి చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే రైతులకు విత్తనాలు,సబ్సిడీ,మద్దతు ధర కల్పిస్తామని, రైతులకు నూరు శాతం సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని తెలిపారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు పై ఆధారపడి రైతులు వరి, మొక్కజొన్న పంటలు అధికంగా పండిస్తున్నారని, వాటితో పాటు పరిస్థితుల కనుగుణంగా పంట మార్పిడి చేయాలని తద్వారా అధిక దిగుబడులు అందుతాయని మంత్రి రైతులకు తెలిపారు.

**స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ..** ప్రభుత్వం నిర్వహించే బడ్జెట్ సమావేశంలో వ్యవసాయ శాఖకు సీడ్స్,సబ్సిడీలు అందిస్తూ ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని తెలిపారు.చెరుకు పంటలను డ్రిప్ పద్ధతుల ద్వారా పండిస్తే అధిక లాభాలు ఉంటాయని,డ్రిప్ పద్ధతులను ఉపయోగిస్తే నీటి వినియోగం తగ్గి నీటి వనరులను కాపాడినట్లేనని పేర్కొన్నారు.ఫ్యాక్టరీ వినియోగంలోకి రావాలంటే చెరుకు రైతులు 10 నుండి 15 వేల ఎకరాల చెరుకు సాగు చేయాలని,స్థానిక రైతులు ఆసక్తి చూపిస్తే ఖచ్చితంగా మా అంచనాలకు మించి సాగు చేస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు.వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను పాటించాలని,సంబంధిత అధికారులతో చర్చించి సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. **వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు మాట్లాడుతూ..** రైతులతో కలిసి ప్రత్యక్షంగా చక్కర ఫ్యాక్టరీని పరిశీలించిన అనంతరం రైతులు, కమిటీ సభ్యులతో చర్చించిన అంశాలను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఇక్కడ గమనించిన విషయం ఏమిటంటే..ఇక్కడి రైతులు చెరుకు పండించడానికి సిద్ధంగా ఉన్నారని గుర్తించామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు పునరుద్ధరణ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని పేర్కొన్నారు. నిజం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీ వినియోగంలోకి తీసుకురావాలంటే రైతులకు ప్రోత్సాహం అత్యవసరం అని సూచించారు. **ఈ సమావేశంలో పలువురు రైతులు మాట్లాడుతూ..** దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న రైతుల ఆకాంక్షను నెరవేర్చనున్న రాజకీయ నాయకులకు, అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలియచేశారు. నిజం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసిన నుండి నేటి వరకు ఈ ప్రాంతంలో చెరుకు పంట పండిస్తున్నామని,ఫ్యాక్టరీ మూతపడిన కూడా కొంతమంది రైతులు చెరుకు పండించి, కామారెడ్డిలోని షుగర్ ఫ్యాక్టరీకి తరలిస్తూ ఉన్నారని తెలిపారు.తద్వారా రైతులకు రవాణా ఖర్చులతో పాటు గిట్టుబాటు ధర లేకపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లుతుందని వాపోయారు. ప్రభుత్వం చొరవ చూపి ఫ్యాక్టరీ పునరుద్ధరణ పనులకు ఏర్పాటు చేసినందుకు ఆనందం వ్యక్తం చేశారు.ఈప్రాంతంలో వ్యవసాయ భూమి చెరుకు పంటకు అనుకూలంగా ఉందని,అధిక దిగుబడులను సాధించి ఫ్యాక్టరీ నిర్వహణకు తోడ్పడతామని తెలిపారు.ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నీరు అందుతుందని, వరద కాలువ వల్ల ప్రస్తుతం భూగర్భ జలాలు ఈ ప్రాంతంలో మెండుగా ఉన్నాయని తెలిపారు. గత పది సంవత్సరాలుగా మూతపడిన ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభించడం వల్ల రైతులకు లాభదాయకంగా మారుతుందని, ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు, రవాణా ఖర్చులు భరించాలనికోరారు.ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ రాజా గౌడ్,మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డీఎస్పీ రాములు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి విజయ్ ఆజాద్, చెరుకు రైతు సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణ రెడ్డి, నాయకులు ఎలాల జలపతి రెడ్డి, వాకిటి సత్యం రెడ్డి,కంది బుచ్చిరెడ్డి, ఎలిసే పాపన్న, సంబంధిత జిల్లా అధికారులు,చెరుకు రైతులు, తదితరులు పాల్గొన్నారు.



### స్థానిక సంస్థల ఎన్నికలు

# సమర్థవంతంగా నిర్వహించాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** నిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బంది రాకుండాపోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగునీరు, మరుగుదొడ్లు, వీల్ చైర్లు తదితర సౌకర్యాలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. చెక్ లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో, మాస్టర్ ట్రైనర్లు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేస్తూ

# ప్రభుత్వం జారీ చేసిన జీవో

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో**

**ఉత్కంఠకు తెరదించిన ప్రభుత్వం**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు నెలకొన్న ఉత్కంఠతకు తెర దించుతూ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల జీవోను విడుదల చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. ఇదిలా ఉంటే శనివారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఎన్నికల సంఘం.. స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహణపై నిర్వహించనుంది. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సహా ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఈక్రమంలో బీసీ రిజర్వేషన్లపై స్పష్టత రావడంతో ఇక ఎన్నికల నగారా మోగడమే ఆలస్యమని తెలుస్తోంది. మరోవైపు ఇప్పటికే రాష్ట్రంలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత ప్రణాళికను ఇప్పటికే పంచాయతీరాజ్‌శాఖ విడుదల చేసింది. రాష్ట్రంలో 12,760పంచాయతీలు, 1,12,534 వార్డులు, 565జడ్పీటీసీలు, 5,763 ఎంపీటీసీ స్థానాలకు ప్రత్యఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. అనంతరం పరోక్షంగా 565 మండల పరిషత్తు, 31 జిల్లాపరిషత్లకు చైర్ పర్సన్ల ఎన్నికలను నిర్వహిస్తామని పేర్కొంది. వీటిపై నేటి సాయంత్రం లోపు రిజర్వేషన్ల ప్రకటన వెలువడే అవకాశాలు సైతం లేకపోలేదు.

## నేటి సాయంత్రం కల్లా రిజర్వేషన్ల ఖరారు!

నేటి సాయంత్రానికి స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. కాగా, మరోవైపు రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు అవసరమైన కసరత్తు దాదాపు పూర్తయింది. పంచాయతీరాజ్ శాఖ క్షేత్రస్థాయిలో జిల్లా పరిషత్ ముఖ్య అధికారులు, జిల్లాపంచాయతీ అధికారులతో సంప్రదింపులు చేస్తోంది. ఎన్నికల విధుల్లో పాల్గొనే రిటర్నింగ్ అధికారుల నుంచి చెక్ పోస్టుల వరకు అన్నింటినీ ఎంపీడీవోలు ఖరారు చేశారు. గురువారం రాత్రే పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులకు పంపారు. ఇక క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది ఎవరూ సెలవులు తీసుకోవద్దనే సూచన కూడా ఉన్నతాధికారాల నుంచి సమాచారం వచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది

# ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ కీలకం

**అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలి**

**పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాలి**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ఎల్లారెడ్డిపేట కళాశాలలో పీటీఎంకు హాజరైన కలెక్టర్**

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 26ప్రభాత వార్త** ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ దశ చాలా కీలకమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్ టీచర్ మీటింగ్ (పీటీఎం) శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రతి విద్యార్థి పదో తరగతి ముగిసిన తర్వాత ఇంటర్మీడియట్ దశ కీలకమని స్పష్టం చేశారు. ఇంటర్ నుంచే ప్రతి సబ్జెక్టు పరిధి పెరుగుతుందని వివరించారు.



విద్యార్థులందరూ తాము ఎంచుకున్న గ్రూప్ లకు సంబంధించి అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని, అలాగే పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. కళాశాల లోని లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేవలం డాక్టర్, ఇంజనీర్ కాకుండా లాయర్, ఆర్కిటెక్, టీచర్, బిజినెస్ మ్యాన్ ఇతర రంగాల్లో ఎన్నో అవకాశాలు ఉన్నాయని ప్రతి విద్యార్థి ఇంటర్ ఫస్ట్ ఇయర్ నుంచి తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉత్తమ భవిష్యత్తు కోసం శ్రద్ధగా చదువుకోవాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ఇంట్లో చదివించాలని తెలిపారు. తల్లిదండ్రుల ప్రత్యక్ష భాగస్వామ్యంతో జూనియర్ కళాశాలలు మరింత బలపడి పూర్వవైభవం వస్తుందని తెలిపారు.కళాశాలలో గదులు ఇతర సమస్యలను తాను పరిష్కరిస్తానని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ప్రతిరోజు కళాశాలలో జరిగే పాఠ్యాంశాలను విద్యార్థులు శ్రద్ధగా విని రాసుకొని వాటిని నిరంతరం సాధన చేయాలని తెలిపారు. అధ్యాపకులు అందరూ ఎప్పటికప్పుడు ముగుస్తున్న పాఠ్యాంశాలకు సంబంధించి పరీక్షలు నిర్వహించాలని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అందరూ ఉత్తీర్ణత సాధించేలా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలుకళాశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని కలెక్టర్ సూచించగా, కళాశాలలో శిథిలావస్థలో ఉన్న కొన్ని తరగతి గదులు, ప్రహారీ , విద్యార్థులకు ఆర్టీసీ బస్ స్టాప్ సౌకర్యం, తదితర సమస్యలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.తరగతి గదుల్లో అవసరమైన డెస్క్ లను వెంటనే సమకూరుస్తామని, ఆన్ అకాడమీ కోసం అవసరమైన డిజిటల్ బోర్డులు త్వరలోనే వస్తాయని, శిథిలావస్థలో ఉన్న కొన్ని తరగతి గదులు, ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తామని, త్వరలోనే నిర్మాణం చేపడుతామని కలెక్టర్ తెలిపారు. కళాశాలలో మైదానం, ఆవరణను కలెక్టర్ పరిశీలించారు. గడ్డి, పిచ్చిమొక్కలు శుభ్రం చేయించాలని ఎంపీడీఓ సత్తయ్యను ఆదేశించారు.కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, తహసిల్దార్ సుజాత, జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం

**లబ్ధిదారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 26,ప్రభాత వార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు నాలుగు విడతల్లో ఆర్థిక సహాయం లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో పడుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన కోనేటి రాజవ్వ, శ్రీరామోజు భాగ్యలక్ష్మి, సిరిసిల్ల మంజుల, గోషిక తార, దోమల లత, రాచర్ల గుండారం గ్రామంలో బోయిని మణెవ్వ, గరిగే శ్రీలత, సిద్దాల అఖిలకు చెందిన ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ దశకు చేరుకోగా, కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు.“మీ బ్యాంక్ ఖాతాల్లో ఎన్ని డబ్బులు జమ అయ్యాయి అని“ వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన



తరువాత 2 లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. అర్హులైన వారందరూ త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోవాలని సూచించారు.సీసీ రోడ్డు వేయాలిఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గుండారం  రాచర్ల తిమ్మాపూర్ దారిలో రహదారి కొంతమేరకు తాత్కాలికంగా దెబ్బతినడంతో  సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఎంపీడీఓ సత్తయ్యను కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, హౌసింగ్ పీడీ శంకర్, తహసీల్దార్ సుజాత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వ సభ్య సమావేశం తూ తూ మంత్రమేనా!

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త:**



నేడు జరిగే ఇల్లంతకుంట ప్యాక్స్ సర్వ సభ్య సమావేశం తూ తూ మంత్రంగా జరుగుతుందా, వాడి వేడిగా ఉంటుందా అనే అనుమానాలు మండల రైతులకు నెలకొన్నాయి. ప్రభుత్వం గతములో ఉన్న పాలక వర్గ సమయం ముగిసిన మల్లి వారికే సమయం పొడగించడం ఒక ఎత్తు అయితే సహకార సంఘములో లక్షల రూపాయలు మాయాజాలం నెలకొన్నట్లు గతములో వార్తలు కూడా వచ్చాయి. ధాన్యం కొనుగోళ్ళ సమయములో గన్నీ సంచులకు సంబందించిన దాదాపు 80 లక్షల రూపాయలు దుర్వినియోగం అయినట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నెరం నర్సయ్య సాక్షాధారాలతో ఆరోపించారు.అంతే కాకుండా జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. రైతులకు సంబందించిన వ్యవసాయ పనిముట్లు కూడా అందుబాటులో లేవనే విమర్శలు వినిపిస్తున్నాయి. శనివారం జరిగే సర్వ సభ్య సమావేశంలో ఎలాంటి ప్రస్తావన లేవనేత్తుతారో వేచి చూడాల్సిందే.

## వైభవంగా బతుకమ్మ సంబురాలు

**ప్రారంభించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**



రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు .రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ సంబురాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మహిళా ఉద్యోగులు, సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ప్రారంభించారు. బతుకమ్మ పాటలకు మహిళా అధికారులు, సిబ్బంది ఆడిపాడారు. అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు కలెక్టర్ తెలియజేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ     మ్రరాజం, డీవై ఎస్ఓ రాందాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు అఫ్జల్ బేగం, సౌజన్య, లత, భారతి, రవీందర్ రెడ్డి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వారి సేవలో చల్మెడ

**ప్రభాతవార్త కొనరావుపేట:** కొనరావుపేట మండలం నిమ్మ పెల్లి కొనరావుపేట మల్కపేట కొలనూర్ గ్రామాలలో శరన్నవరాత్రుల సందర్భంగా నెలకొల్పిన దుర్గ మాత అమ్మవారిని బి ఆర్ఎస్ వేములవాడని యోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు  దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మెన్ దేవరకొండ తిరుపతిబిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు మాజీ ఎంపీపీ చెంద్రయ్య. సింగల్ విండో వైస్ చైర్మన్ భూమిరెడ్డి నాయకులు కేంద గంగాధర్. మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోపు పరుశరాములు మాజీ సర్పంచ్ లు మంథని సంతోష్ కదిరి శ్రీనివాస్ నాయకులు శివతేజ రావు. ఆరే మహేందర్ రమణారెడ్డి. యాస రాజం. తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ప్రమాదాల నివారణపై అప్రమత్తంగా ఉండాలి

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**

విద్యుత్ ప్రమాదాల నివారణపై అప్రమత్తంగా ఉండాలని డిఎంఎస్ అధికారి రాజ్ కుమార్ సూచించారు. శుక్రవారం ఆర్ జి 2 జి ఎం బండి వెంకటయ్య అధ్యక్షతన ఏరియా సిమ్ టార్సులో విద్యుత్ ప్రమాదాలు నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారం రోజులపాటు రామగుండం రీజియన్ లోని పలు గనులపై పర్యటించిన డిఎంఎస్ అధికారులు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా తీరుపై తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో గుర్తించిన లోపాలపై అధికారుల నుండి వివరణ తీసుకోవడంతోపాటు రక్షణ పరమైన అంశాలను వివరించారు. కార్యక్రమంలో డిఎంఎస్ అధికారులు రాజీవ్ ఓం ప్రకాష్ వర్మ కోమల్ చౌదరి, ఎస్ ఓ టు జి ఎం రాముడు, ఏఎస్ఓ సంతోష్ కుమార్, ఆర్ జి 3 ఏరియా ఇంజనీర్ శేఖర్ బాబు, ఆర్జీవన్ ఏరియా ఇంజనీర్ రామ్మోహన్, రామగుండం రీజియన్ లోని ప్రాజెక్ట్ అధికారులు మేనేజర్లు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ తెగువని స్ఫూర్తిగా తీసుకొని సమాజం కోసం పనిచేయాలి

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్**

**జూలపల్లి,ప్రభాత వార్త:**



వెట్టిచాకిరీ విముక్తి కోసం భూస్వాములతో పోరాడిన తెలంగాణా వీరవనిత చిట్యాల ఐలమ్మ అత్యంత ధైర్యసాహసాలను,తెగువను ప్రదర్శించిందని ఆమె నుండి ప్రతి ఒక్కరూ ప్రేరణ పొందాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ అన్నారు.జూలపల్లి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 130వ జయంతిని పురస్కరించుకొని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో బడుగు బలహీనవర్గాల ప్రజలు పెద్దఎత్తున అణిచివేతకు గురయ్యారని, భూస్వాముల పెత్తనాన్ని,నిజాం అరాచకాలను సహించలేని చిట్యాల ఐలమ్మ దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా మొండిగా పోరాడిన ధీర వనిత అని కొనియాడారు.ఆమె పోరాట స్ఫూర్తిని కొనసాగించి సమాజం కోసం మనమంతా సంఘటీత స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు.బీజేవైఎం నాయకులు నాగుల అన్వేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొల్లూరి స్వామి,గంగిపెల్లి రవి,కంచి శ్రీనివాస్,మెరుగు కనకయ్య, అమరగాని సంతోష్,అంజి,ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**పెగడపల్లి, ప్రభాతవార్త:**

మండలంలోని  అయితుపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు శుక్రవారం సాయంత్రం పోలీసులు దాడి చేయగా సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 3950 , ఆరు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

## పిడుగు పాటుకు ఆవులు మృతి

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త:**



మండలములో శుక్రవారం ఉరుములు మెరుపులతో కురిసిన వర్షం వల్ల పిడుగుపడి పేద రైతు ఆవులు మృత్యువాత పడ్డాయి. వివరాల ప్రకారం అనంతగిరి గ్రామానికి చెందిన వల్లంపట్ల పర్శ రాములు తన ఆవులను ఉదయాన్నే మేత కోసం అన్నపూర్ణ జలాశయ కట్ట పైకి తీసుకొని వెళ్ళాడు.ఆవులు మేస్తున్న సమయ ములో పగలు భారీ వర్షంతో పాటు ఒక్క సారిగా పిడుగు పడటముతో రెండు ఆవులు అక్కడికక్కడే మరణించినట్లు పర్శరాం రోదిస్తూ పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని రకాల ఆదుకోవాలని పేద రైతు కోరారు.

## ఐడీఓసీలో జిమ్ ప్రారంభించిన కలెక్టర్

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన జిమ్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ప్రారంభించారు. ఐడీఓసీలోని మొదటి అంతస్తులో జిమ్ ను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం  సరదాగా టేబుల్ టెన్నిస్ ఆడిన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ  కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్ని జిమ్ పరికరాలను  మానకొండూరు ఎమ్మెల్యే , కలెక్టర్ పరిశీలించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీవైఎస్ఓ  రాందాస్, ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు పై ఉత్కంఠ

**ఆశల పల్లకిలో ఆశావాహులు**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం అవుతున్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై ఉత్కంఠ నెలకొంది. ఆశల పల్లకిలో ఆశావాహులు రిజర్వేషన్ల ఖరారు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారు. గంభీరావుపేట మండలంలో 21 గ్రామపంచాయతీలు, ఒక జెడ్పిటిసి, 13 ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు రిజర్వేషన్ అనుకూలతపై అదేపనిగా చర్చిం చుకుంటున్నారు. మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ గత ఎన్నికలలో ఓసీ జనరల్, ఎంపీపీ ఓసి జనరల్ మహిళ, జెడ్పిటిసి బీసీ జనరల్ మహిళకు కేటాయించారు. ప్రస్తుత ప్రభుత్వము బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి ఎన్నికలకు వెళ్లేందుకు కృతనిచ్చేముతో ఉండడంతో  ఏ స్థాన రిజర్వేషన్ ఏమవుతుందో అని పలువురు ఆశావాహులు అదేపనిగా ముచ్చటించుకుంటున్నారు రిజర్వేషన్ల ప్రకటన అధికారికంగా వెలువడక ముందే మండలంలోని కాంగ్రెస్ బిజెపి, బిఆర్ఎస్ పార్టీల చెందిన పలువురు ఆశావాహులు పలు స్థానాలకు పోటీ పడుతున్నారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి, సర్పంచ్ రిజర్వేషన్ల ప్రకటన వెలువడిన అనంతరం ముందుకు వెళ్లాలని పలువురు నాయకులు ఎన్నికలలో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. మండలంలోని 21 గ్రామపంచాయతీలలో మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ మేజర్ పంచాయతీ కావడం రిజర్వేషన్ ఏ విధంగా అనుకూలి స్తుందోనని సర్పంచ్ కు పోటీ చేసే పలువురు ఆశావాహులు అదేపనిగా చర్చించుకుంటున్నారు. అనుకున్న విధంగా రిజర్వేషన్ అనుకూలించని పక్షంలో వార్డు సభ్యునిగా పోటీ చేసైనా పంచాయతీలో అరంగేట్రం చేయాలని నిశ్చయంతో లోలోపల ప్రజల మద్దతు కూడగడుతున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వము అధికారికంగా రిజర్వేషన్లు ప్రకటిస్తే కానీ ఆశావాహుల ఆశలు ఫలించే అవకాశాలు లేకపోలేదు.

## శేష, సింహ వాహనాలపై ఊరేగిన శ్రీవారు

కోరుట్ల, ప్రభాతవార్త :





శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోనీ శ్రీ వెంకటేశ్వర ఆలయం లో శ్రీవారు శేష వాహనం, స్థానిక ఆదర్శనగర్లోని అష్టలక్ష్మి దేవాలయంలో స్వామివారు సింహ వాహనాలపై ఊరేగారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. స్వామి వారు ఆయా వాహనాలపై పురవీధుల గుండా ఊరేగగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ అర్చకులు, బీర్నంది నరసింహాచారి, ఆలయ ఈవో విక్రం, ఆలయ చైర్మన్ ఎతిరాజం నరసయ్య, ధర్మకర్తలు శ్రీనివాస్, దివాకర్, గంగాధర్, రాములు, విజయ్, పద్మ, శ్రీ అష్టలక్ష్మి ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్, ఎలిశెట్టి భూమారెడ్డి, ఆలయ ప్రధానార్చకులు ఇందుర్తి మధుసూదనా చారి, శ్రీ పేరంబదూరి శ్రీనివాసచారి, యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామా చార్యులు, శ్రీనివాసాచార్యులు, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కొండాపూర్లో దుర్గమ్మ కు బోనాలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలం లోని కొండాపూర్ లొ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు దుర్గాదేవికి బోనాలు సమర్పించారు. అమ్మవారికి అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రవీణ్ ఆధ్వర్యంలో భక్తులు పెద్ద ఎత్తున గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా బోనాలను తీసుకువచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భవానిలు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

భరత జాతికి దొరికిన ఆణిముత్యం మాజీ ప్రధానమంత్రి డాక్టర్



మన్మోహన్ సింగ్ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్ లో మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ నీతి నిజాయితీకి మారుపేర,ని ఉన్నత విద్యావంతుడని నాడు పీవీ నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా అనంతరం దేశ ప్రధానమంత్రిగా ఆయన తీసుకొచ్చిన సంస్కరణలే నేడు భారతదేశ అభివృద్ధికి ప్రధాన కారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరమండ్ల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజు సదానంద చారి, కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, జనార్ధన్, రిజ్వాన్, వసీమ్, లక్ష్మణ్, అశోక్,నవీద్, రామ్మోహన్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు

## పుణ్యతిథి వేడుకలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రిక అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త :



ధర్మాదాయ శాఖ శ్రీ సాయిరామ దేవాలయం కోరుట్ల నందుగల దేవాలయంలో బాబా 107వ పుణ్యతిథిని పురస్కరించుకొని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి, ఎమ్మార్వో కృష్ణ చైతన్య, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ మహోత్సవ ఆహ్వాన పత్రికలను అందజేశారు. దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బాలె నర్సయ్య మాట్లాడుతూ ఈ పుణ్యవతి వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కాంత రెడ్డి, నిర్వాహకులు గడ్డం కిరణ్, నేమూరి భూమయ్య, పెంట అరవింద్,అల్లే సదాశివ, నిమ్మల శ్రీనివాస్,రాచకొండ దేవరాజం, కోటగిరి నాగభూషణం, చిలువేరి విద్యాసాగర్ రావు లు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజాకార్లకు ఎదురు తిరిగి ఎర్రజెండా ఎత్తి పెత్తన్ దార్ల గుండెల్లో గుబులు పుట్టించిన ఐలమ్మ తెలంగాణలో రైతాంగా విప్లవాగ్ని రగిల్చిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేములవాడ గంగరాజాం, శంకరయ్య, చేపూరి నాగరాజు, పాశం నర్సారెడ్డి, అంజయ్య,రాజేష్,గోపు రాజరెడ్డి, సాల్మాన్, బలగం రాజేష్, లాస్మయ్య, జగన్ లు పాల్గొన్నారు.

## కళాశాలలో తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం.

మేడిపల్లి, ప్రభాతవార్త :



రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు శుక్రవారం రాష్ట్రంలోని అన్ని కళాశాలలో తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన సదుపాయాలు, ఉచిత విద్య ను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు వారి భవిష్యత్ ను తీర్చి దిద్దుకోవాలన్నారు. ప్రతిరోజు ముఖ గుర్తిపు హాజరు, ఐఐటీ, మెడిసిన్ లో సీట్లు సంపాదించేందుకు ఫిజిక్స్ వాలా అను సంస్థతో ఉచితంగా ఆన్లైన్ లో నిర్వహించు తరగతులను వినియోగించు కోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లోకళాశాల చైర్మన్ నర్సిరెడ్డి ఉపన్యాసకులు అనీష్, రాజు, రాంబాబు సాయి కృష్ణ, విశ్వ ప్రసాద్ రాజశేఖర్,జ్ఞానేశ్వర్, నాగేశ్వరి లక్ష్మణ్, అరుణ్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## ఉపాధి హామీ కూలీ కుటుంబానికి 2 లక్షల ఎక్స్ గ్రేసియా అందజేత

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని నాగులపేట గ్రామంలో ఉపాధి హామీ కూలి ఇటీవల మరణించగా ఆమెకు రూ. 2 లక్షల ఎక్స్ గ్రేసియా ను ఎంపీడీవో రామకృష్ణ అందజేశారు. గ్రామంలో సామాజిక తనిఖీ సందర్భంగా గ్రామసభలో పని స్థలం లో పని చేస్తుండగా ఉపాధి కూలి కుంట లక్ష్మి నర్సు మరణించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జనీల్, నవీన్ రెడ్డి, గంగనర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జక్కుల రాజన్న, మాజీ ప్రజాప్రతినిధులు అరెల్లి వెంకట్, గ్రామపంచాయతీ ఉద్యోగులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వీర వనిత ఐలమ్మ పోరాట స్ఫూర్తితో నేటి యువత మహిళలు ముందుకు సాగాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ప్రతిమ స్ఫూర్తి దాత వీర వనిత చాకలి ఐలమ్మ నేటి యువతరానికి ఆదర్శప్రాయమని ఆమె ఆశయ సాధన ను కొనసాగిద్దామని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు శ్రీ జువ్వాడి కృష్ణారావు పిలుపునిచ్చారు. కోరుట్ల డివిజన్ కేంద్రంలో ప్రభుత్వం అధికారికంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ ఆమె సేవలు కొనియాడారు. భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం వెట్టి చాకిరి నిర్మూలన కోసం నాటి ఆంధ్ర మహాసభకు పిలుపునిచ్చిన బద్దం ఎల్లారెడ్డి రావి నారాయణరెడ్డి మగ్గుదం మొయినుద్దీన్ ఆధ్వర్యంలో దున్నేవాడికే భూమి కావాలని సాయుధ పోరాటానికి పూర్తిగా నిలిచిన సాకలి ఐలమ్మ పోరాట పటిమ అప్పటి నేతలందరికీ ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. నేడు రజక సంఘ సభ్యులందరూ ఆమె స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని హక్కుల కోసం కూలి కోసం సంక్షేమ కోసం అభివృద్ధి కోసం ఉద్యమించాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంజిరెడ్డి మాజీ కౌన్సిలర్లు, పలు పార్టీ నేతలు, రజక కుల సంఘ సభ్యులు,సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, సిపిఐ ఎంఎల్ న్యూ డ్రామాకసి నేత చింత భూమేశ్వర్, సిపిఎం నేతలు కొంచెం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమార్చన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కనకదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక కుంకుమార్చన తో అమ్మ వారి మండపం కళకళలాడింది.కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్ట లక్ష్మి దేవాలయ అవరణలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా ఐదవ రోజు శుక్రవారం స్కందమత రూపంలో కనక దుర్గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వగా సాయంత్రం వేదపండితులు, శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్యా కౌశిక గోవిందుల రాధాకృష్ణ గార్ల ఆధ్వర్యంలో అమ్మవారికి మాతలచే సామూహిక కుంకుమార్చన తో మంగళవాయిద్యాలు వేలాది భక్తులకు అమ్మవారు దేదీప్య మానంగా ముగ్గురమ్మల మూలపుటమ్మ శోభాయ మానంగా కళకళలాడుతూ భక్తులకు దర్శనమిచ్చింది. భక్తులతో అమ్మవారు మండపం కిటకిటలాడింది.అనంతరం సప్త హారతులతో మండపం ప్రాంగణం భక్త కీర్తనలతో మారుమోగింది. అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదం వితరణ జరిగిందని కనక దుర్గ సేవా సమితి కమిటీ సభ్యులు తెలిపారు.

## వేములవాడలో సద్దుల బతుకమ్మ వేడుకలకు కేంద్రమంత్రి బండి సంజయ్‌కు ఆహ్వానం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలో శనివారం జరగబోయే సద్దుల బతుకమ్మ వేడుకలకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ రాష్ట్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శుక్రవారం వేములవాడ బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు రేగుల రాజ్‌కుమార్, బచ్చు వంశీ, వాసం మల్లేశం యాదవ్, జవ్వాజి శేఖర్, రేగుల శ్రీకాంత్, కీసర యశ్వంత్ తదితరులు బండి సంజయ్‌ను కలిసి వేడుకలకు విచ్చేయాలని కోరారు.వారు మాట్లాడుతూ, సద్దుల బతుకమ్మ వేడుకలు తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా, మహిళల ఆరాధన ఉత్సవంగా ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది వేడుకలను మరింత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు.కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా ఆహ్వానాన్ని స్వీకరించి వేడుకల్లో పాల్గొనేందుకు హామీ ఇచ్చినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా వేములవాడ పట్టణంలో భారీగా భక్తులు, మహిళలు, ప్రజలు పాల్గొంటారని తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ లో భాగంగా వైద్య బృందంచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రత్యేక వైద్యాధికారులు చర్మ ,కంటి , జనరల్ వ్యాధులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్, వైద్యాధికారులు ఇంతియాజ్, నరేష్, సభా ఫాతిమా, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది రవి కిరణ్, శ్రీలత, ధనలక్ష్మి ౹, ఫార్మసిస్ట్ భాస్కర్, ల్యాబ్ ల్యాబ్ టెక్నీషియన్ కల్పన, సూప ర్వైజర్లు జయశీల,ద్వారక, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్కందమాత రూపంలో అమ్మవారు

ధర్మపురి, ప్రభాతవార్త:

దసరా నవరాత్రోత్సవాల్లో భాగంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించగా ఐదవ రోజు అమ్మవారు భక్తులకు స్కందమాత రూపంలో దర్శనమిచ్చారు. ఉదయం వేళలో వేద పండితులు,అర్చకులు అమ్మవారికి



విశ్వక్సేన పూజలు, దీపారాధ నలు, హారతి, మంత్రపుష్పం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్కందమాత రూపంలో దర్శ నమిచ్చిన అమ్మ వారిని భక్తులు దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్,ఈవో శ్రీనివాస్,పాలక మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత వద్ద కుంకుమ పూజలు

గొల్లపల్లి, ప్రభాతవార్త : గొల్లపల్లి మండల కేంద్రం తో పాటు,మండలంలోని వెంగలాపూర్,బీమ్రాజ్ పల్లె గ్రామాలలో విజయ దుర్గ ,నవదుర్గ సేవ సమితి ,దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో శుక్రవారం రోజున అర్చకుల వేదమంత్రోత్స వాల నడుమ మహిళలు కుంకుమ పూజలకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దేవి నవరాత్రులలో కుంకుమ పూజ చేయటం వల్ల అమ్మ అమ్మవారు ప్రసన్నమవుతుందని భక్తులను నమ్ముతారు .వెంగలాపూర్ గ్రామంలో మొట్టమొదటిసారి దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన కొండ్ర గంగారెడ్డి , మంగ దంపతులు 50 వేల రూపాయల విలువగల అమ్మవారి పంచలోహ విగ్రహాన్ని నవదుర్గ సేవ సమితి సభ్యులకు అందజేశారు.

## దుర్గామాతను దర్శించుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు

మద్దుల గోపాల్ రెడ్డి



**ఎండపల్లి ప్రభాతవార్త:** మండలంలోని గుల్లకోటగ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారిని సింగిల్ విండో మాజీ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు., ప్రధాన అర్చకులు ఆరుట్ల రంగాచార్యులు తీర్థ ప్రసాలు అందజేశారు ,అనంతరం కమిటీ సభ్యులు గోపాల్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఆ దుర్గ మాత ఆశీస్సు లు అందరికి ఉండాలని, దుర్గామాత అమ్మవారి కృపకటాక్షాలు ఈ ప్రాంతం అంత పడి పంటల తో, సుభిక్షంగా ఉండాలని,అమ్మవారి కృపకటాక్షాల తో పడి పంటలు సుభిక్షంగా పండి, అందరూ ఆయురారోగ్యాల తో ఉండాలని అన్నారు. వీరి వెంట అద్దూరు లక్ష్మణ్ కుమార్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమర గొండ సత్యనారాయణ, స్థానిక నాయకులు ,భక్తులు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్, లెక్చరర్స్ సమావేశం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళా శాలలో ఇంటర్ విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు శుక్ర వారం రోజున పేరెంట్ ,లెక్చరర్ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో విద్యా ర్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులను ప్రతిరోజు కళాశాలకు పంపించేలా చూడాలని హాజరు శాతం తగ్గకుండా చూడాలని సూచించారు. చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా చూడాలన్నారు. కళాశాలలో ఇచ్చిన హోంవర్క్ ఇంటివద్ద పూర్తి చేయించేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశం అనంతరం విద్యార్థినులు పూలతో పేర్చిన బతుకమ్మతో కళాశాల ఆవరణలో బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు ఏనుగుల మల్లయ్య, అధ్యాపకులు రమేష్ ,రత్నాకర్ ,ప్రసాద్, లక్ష్మణ్ ,తిరుపతి, బాలరాజు, రాజు ,శ్రీనివాస్ ,నాగలక్ష్మి ౹, రాజశేఖర్, సంతోష్ కుమార్, స్టూడెంట్ కౌన్సిలర్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

## సారంగాపూర్ పీ హెచ్ సీ లో స్పెషలిస్ట్ క్యాంపులు

బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్, సారంగాపూర్ మండల గ్రామల ప్రజలకు ఉమ్మడి మండల లను కలుపుకొని స్పెషలిస్ట్ వైద్య క్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్టు ఉమ్మడి మండల వైద్యురాలు డాక్టర్ రాధారెడ్డి తెలియజేశారు. సారంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి శ్వాక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ప్రత్యేక నిపుణులు వైద్య శిబిరాలు నిర్వహించ బడనున్నాయని,జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యధికారి ఆదేశాల మేరకు సెప్టెంబర్ 27 న సారంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జనరల్ మెడిసిన్ డాక్టర్ ఎస్ నికేత, మరియు పీడియాట్రిక్ డాక్టర్ సి సాయి, ప్రణీత అలా ఆధ్వర్యంలో వైద్య సేవలు అందిస్తారని తెలిపారు.ఈ సదుపాయాలు సారంగాపూర్, బీర్పూర్ మండలంలోని గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య సదుపాయాలు వినియోగించుకోవాలని ఉమ్మడి మండల వైద్యురాలు డాక్టర్ రాధా రెడ్డి సూచించారు.ప్రతి ఒక ఆశ వారి పరిధిలోని ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న చిన్నపిల్లలను తీసుకుని వచ్చి స్పెషలిస్ట్ డాక్టర్ లకి చూపించలని సూచించారు.

## ఘనంగా ఐలమ్మ జయంతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో రజక సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి శుక్రవారంఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక చింతకుంట మినీ ట్యాంక్ బండ్ వద్ద గల ఐలమ్మ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఆమె సేవలను కొనియాడారు. మహిళలకే కాకుండా ప్రతిఒక్కరికి ఆమె జీవితం ఆదర్శ ప్రాయమని, స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కార్యక్రమం లో సంఘం అధ్యక్షుడు గుండారపు రవీందర్, ప్రధాన కార్యదర్శి సట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మగ్గిపల్లి రమేష్, కోశాధికారి మతాలపురం మహేష్, పోచాలు, తిరుపతి, గంగారాం, దేవరాజ్, సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేసిన ముదిరాజ్ సంఘం సభ్యులు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ హన్మాజీ పెట్ గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయం లో ఈ నెల 28 ఆదివారం నాడు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసిన హన్మజీపేట ముదిరాజ్ సంఘం సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారుఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొడ్డు దామోదర్ సంఘ అధ్యక్షులు బక్కన్న, సభ్యులు నరేష్, రమేష్, సురేష్, పవన్ ,సంతోష్, పృథ్వి, అక్క పెల్లి రమేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండాలి

**చందుర్తి,సెప్టెంబరు 26: ప్రభాతవార్త:** విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం తప్పని సరిగా ఉండాలని చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల,అధ్యాపకుల సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ విద్యార్థుల ప్రగతి తెలుసుకో వడానికి, ప్రతి విద్యార్థిని పోత్సహించడంలో అధ్యపకులతో సమన్వయం చేసుకొని, విద్యార్థుల సర్వ తోముఖాభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్య ముఖ్యమని తెలిపారు. కళాశాల అభివృద్ధికి విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రుల సలహాలు, సూచనలు దోహదపడుతాయని తెలియజేశారు. సమావేశంలో విద్యార్థుల హాజరు పెరుగుదల, పరీక్షల నిర్వహణ విద్యార్థుల ప్రతిభ, అభ్యాసన సమస్యలు,క్రమశిక్షణ, విద్యార్థుల ప్రగతి పురోగతి నీ వివరించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలుగా మారకుండా తల్లిదండ్రులు పర్యవేక్షణ తప్పనిసరని సూచించారు. అనంతరం కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

# పల్లె దావాఖానాను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్

మల్లాపూర్,ప్రభాతవార్త:






తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం, ముఖ్యంగా పేదలు - రైతులు - కార్మికులు - మహిళలు - యువత కోసం నిరంతరం కృషి చేసిన మహానాయకుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేసిన అద్భుతమైన అభివృద్ధి పనులను గుర్తు చేసుకున్న అనంతరం హెల్త్ సబ్ సెంటర్ ను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. వైద్యరంగం లో విప్లవంకేసీఆర్ హయాంలో ప్రతి నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రులు ఏర్పాటు అయ్యాయి.ఇంతకుముందు హైదరాబాద్ వెళ్లి వారానికి మూడు సార్లు డయాలసిస్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఉండేది. కానీ కేసీఆర్ ప్రతి నియోజకవర్గంలోనే డయాలసిస్ సెంటర్లు ప్రారంభించి, పేద రోగులకు అమూల్యమైన సహాయం చేశారు.ప్రతి జిల్లాకు ఒక 750 పడకల మెడికల్ కాలేజీని, ఆరోగ్య మహిళ కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ఆరోగ్య రంగాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లారు.రైతులకు అండగారైతులకు 24 గంటల ఉచిత కరెంట్ అందించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చారు.పంట సాగు కోసం రైతుబంధు పథకం ద్వారా ఆర్థిక సాయం అందించారు.పంటల బీమా, రైతుల సంక్షేమం కోసం అనేక విధానాలు ప్రవేశపెట్టారు. ప్రజల సంక్షేమంకరోనా లాంటి అత్యంత కష్టకాలంలో కూడా పెన్షన్లను ఆపకుండా నిరంతరంగా అందించి ప్రజలకు భరోసా కలిగించారు.కల్యాణలక్ష్మి ౖ - షాదీముబారక్ పథకాల ద్వారా పేద కుటుంబాల ఆడబిడ్డలకు పెళ్లిళ్లలో అండగా నిలిచారు.రాష్ట్ర ఆదాయాన్ని ..4,000 కోట్ల నుండి ..18,000 కోట్లకు పెంచి, ఆ ఆదాయాన్ని ప్రజల సంక్షేమం కోసం వినియోగించారు. విద్యా రంగం లో మార్పుయువతకు ఉన్నత విద్య అందించడానికి 1000 గురుకుల పాఠశాలలు స్థాపించారు.అన్ని వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చేసి, తెలంగాణ భవిష్యత్తును వెలుగొందేలా తీర్చిదిద్దారు. ప్రజా హితం కోసం ప్రతి అడుగు కేసీఆర్ పరిపాలనలో పల్లెలు - పట్టణాలు - మాండలాలు - జిల్లాలు అన్నీ అభివృద్ధి దిశగా పయనించాయి.కరెంట్ - నీరు - విద్య - వైద్యం - సంక్షేమం - రైతు రక్షణ.. ప్రతి రంగంలోనూ తెలంగాణ ప్రత్యేక గుర్తింపు తెచ్చింది.కేసీఆర్ పాలనలో ప్రజలకు అండగా, రైతులకు బలంగా, మహిళలకు భరోసాగా, విద్యార్థులకు ఆశగా నిలిచిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతాయి అన్నారు. వేంపల్లి పల్లె దావాఖానా ఆరంభం కూడా కేసీఆర్ కలల తెలంగాణలో ఆరోగ్యవంతమైన సమాజం దిశగా మరో అడుగు అని పేర్కొన్నారు.కేసీఆర్ చేసిన ప్రతి మంచి పనిని గుర్తు చేసుకుంటూ, ఆ దిశగా మేము కూడా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ వాహిని రావు,మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గౌరు నాగేష్, బిట్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లలితా గౌరీదేవి రూపంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు

హనుమాన్ కమాన్ వద్ద

మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహణ

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:



శ్రీ లలితా గౌరీదేవి రూపంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు శరన్నవరాత్రి ఉత్స వాలలో ఐదవ రోజు శుక్రవారం శ్రీ లలితా గౌరీ దేవి మాత రూపంలో అమ్మవారి దర్శనం ఇచ్చారు. ఎరుపు రంగు వస్త్రం తో అమ్మవారిని అలంకరించగా అమ్మవారికి ఇష్టమైన అభిషేకం, కుంకుమార్చన, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాదం నైవేద్యంగా కొబ్బరి అన్నం , తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం పట్టణం లోని వెల్లుల్ల రోడ్ అభయ హస్త హనుమాన్ కమాన్ వద్ద శుక్రవారం శ్రీ లలితా గౌరీదేవిగా అవతరించి భక్తులకు దర్శనమిచ్చారు. బిజెపి రాష్ట్ర నాయకులు సురభి నవీన్ రావు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహా అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్న ప్రసాదం కార్యక్రమంలో సుమారు 2 వేలు పైగా భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమం లో హనుమాన్ నగర్ యువసేన సభ్యులు, కాలనీ వాసులు కుటుంబం సమేతంగా అన్న ప్రసాద సేవలో పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి గ్రూప్ వన్‌లో ప్రతిభ కనబరిచి

గొల్లపల్లి, ప్రభాతవార్త :





ఐఏఎస్ కావాలన్న లక్ష్యంతో సాఫ్ట్వేర్ ఉద్యోగాన్ని వదిలి పట్టుదలతో చదివి గ్రూప్ వన్ లో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించిన గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన కనుకుంట్ల అరవింద్ రెడ్డి.గొల్లపల్లి మండల కేంద్రనికి చెందిన కనుకుంట్ల రవీందర్ రెడ్డి (న్యాయవాది), అరుంధతి (ప్రభుత్వ ఉపాధ్యాయురాలు) వృత్తి రీత్యా అసిఫాబాద్ లో నివాసముంటుండగా వారి కుమారుడు అరవింద్ రెడ్డి గురువారం విడుదలైన గ్రూప్ వన్ ఫలితాలలో రాష్ట్రంలో 140 ర్యాంకు జోన్ లో 70 ర్యాంకు సాధించి అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించారు.ఆరవ తరగతిలో జనరల్ అర్బన్ కేటగిరీలో నవోదయలో సెలెక్ట్ అయి పదవ తరగతి వరకు విద్యాభ్యాసం పూర్తి చేశారు. దక్షిణ ఫౌండేషన్ నిర్వహించిన సెలెక్ట్ అయ్యారు. ఐఏఎస్ సాధించడమే లక్ష్యంతో ముందుకు వెళ్లారు. ఇంటర్ ప్రైవేట్ కాలేజీలో చేశారు. బిట్స్ పిలానీలో హైదరాబ్ క్యాంప్ లో బీటెక్ పూర్తి చేసి క్యాంపస్ సెలక్షన్ లో ఉద్యోగం సాధించారు. ఐఏఎస్ కావాలన్న లక్ష్యంతో ఉద్యోగానికి రాజీనామా చేసి గత రెండు సంవత్స రాలుగా ఇంటి వద్దనే ఉండి ఆన్లైన్ ద్వారా శిక్షణ పొంది గ్రూప్ వన్ లో ఉద్యోగం సాధించారు.అలాగే మండలంలోని వెనుగుమట్ల గ్రామానికి చెందిన ఎల్లాల లచ్చిరెడ్డి, పద్మ దంపతుల కుమారుడు విష్ణువర్ధన రెడ్డి గ్రూప్ వన్ లో 62వ ర్యాంకు సాధించి డీఎస్పీగా ఉద్యోగం సాధించారు. విద్యాభ్యాసం ఏడవ తరగతి వరకు జగిత్యాలలోనీ జాగృతి పాఠశాలలో చదివారు, 8 నుండి 10వ తరగతి వరకు వరంగల్ లో, చుక్కరామయ్య నల్లకుంట కళాశాలలో ఇంటర్ పూర్తి చేశారు. వాసవి ఇంజనీరింగ్ కాలేజ్ హైదరాబాద్ లో బీటెక్ పూర్తి చేశారు. గ్రూప్ వన్ సాధించాలన్న లక్ష్యంతో పట్టుదలతో చదివి డీఎస్పీగా ఉద్యోగం సాధించారు. గ్రామానికి చెందిన యువకుడు డిఎస్పీగా ఉద్యోగం సాధించటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

మెట్‌పల్లి వార్త

# చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ చేయడం గర్వంగా ఉంది

ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :





ఇబ్రహీంపట్నం మండలంలోని బర్దిపూర్ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రానున్న భవిష్యత్ తరాలకు విగ్రహాల ద్వారా స్ఫూర్తిని కల్పించడం మన కర్తవ్యం అని ఆయన అన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తి భావితరాలకు అవసరమని ఆయన అన్నారు. చిన్న రైతంగ కుటుంబానికి చెందినప్పటికీ జమీందారు దౌర్జన్యాలను, వలస పాలకులను అంచివేతను ఎదిరించి పోరాడిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయింది అన్నారు. ధైర్యవనిత చాకలి ఐలమ్మ విగ్రహ దాతగా విగ్రహాన్ని ఆవిష్కరించే గౌరవం నాకు దక్కడం సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో బర్దిపూర్ మాజీ సర్పంచ్, ప్రముఖ న్యాయవాది సంఘం సాగర్, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, డబ్బా మాజీ సర్పంచ్ కంటం రమేష్, జాజాల జగన్ రావు, దశరథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్‌లో ప్రయాణించి.. బహుమతి పొందండి

డిపో మేనేజర్ దేవరాజ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



దసరా పండుగ సందర్భంగా టీఎస్ ఆర్టీసీ గిఫ్ట్ స్కీం ప్రవేశ పెట్టడం జరిగిందని,ఆర్టీసీ బస్ లలో ప్రయాణించి బహుమతులు పొందాలని మెటుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ దేవరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.వివరాల్లోకి వెళితే..ఈనెల 27 నుండి,అక్టోబర్6 వరకూ ఇట్టి పథకం అమలులో ఉంటుందన్నారు.ఇది కరీంనగర్ రీజినల్ స్థాయిలో ఉంటుందని, మొదటి బహుమతి రూ.25,000/ రూపాయలు,రెండవ బహుమతి రూ15,000/ రూపాయలు, మూడవ బహుమతి రూ10,000/ రూపాయలు అని పేర్కొన్నారు. ప్రయాణికులు పైన పేర్కొన్న తేదీలలో డీలక్స్ ,సూపర్ లగ్జరీ, లహరి ఏసీ,నాన్ ఏసీ,రాజధాని,బస్ లలో ప్రయాణించి మీ ప్రయాణం ముగిసిన తర్వాత ఆ టికెట్ పై మీ పేరు, ఫోన్ నెంబర్, అడ్రస్ వ్రాసి బస్ స్టేషన్ లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్స్ లో టికెట్ వేయవలెనని,అదేవిధంగా మీరు అడ్వాన్స్ రిజర్వేషన్ చేసుకొన్న టికెట్ ను కూడా బాక్స్ లో ఫోన్ నెంబర్ అడ్రస్ వ్రాసి వేయవచ్చునని పేర్కొన్నారు.కరీంనగర్ రీజియన్ పరిధి లో ఉన్న అన్నీ డిపో ల పరిదిలో గల బస్ స్టేషన్ లలో గల లక్కీ డ్రా బాక్స్ లో ఉన్న టికెట్స్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్స్ లో పోసి, వాటిలో నుండి 08/10/25 న డ్రా తీసి విజేతలను ఎంపికచేయబడునని,ఈ అవకాశాన్ని ప్రజలు వియోగించుకొని విజేతలు కావాలని డిపో మేనేజర్ విజ్ఞప్తి చేశారు.

సిరిసిల్ల వార్త



# జిల్లా పోలీస్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారంచిట్యాల చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చిత్ర పటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని, బానిసత్వాన్ని బద్దలు కొట్టి సమాజానికి చైతన్యాన్ని అందించిన వీరనారి అని కొనియాడారు..ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు నాగేశ్వరరావు, మధుకర్, ఆర్.ఐ లు రమేష్, యాదగిరి,ఏ. ఓ పద్మ,ఎస్.ఐ లు,పోలీస్ కార్యాలయ సిబ్బంది ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు . శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చిత్రపటానికి కలెక్టర్ పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, డీవైఎస్ఓ రాందాస్, ఆయా శాఖల అధికారులు, రజక సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:

విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి జీవితా లను బంగారు



బాటగా మార్చు కోవాలని స్థానిక తహసీల్దార్ ఫారూక్ కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో శుక్ర వారం తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, విద్యార్థుల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమములో తహసీల్దార్‌ను ముందుగా శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం దృష్టి సారించి వారికి బంగారు భవిష్యత్తు అందించే దిశగా చూడాలని తెలిపారు.చెడు వ్యాసనాలకు అలవాటు కాకుండా విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు.చదువులో పోటీ పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:

మండలంలోని గాలిపల్లి గ్రామంలో ఉన్న కళ్యాణ మండ పములో రాష్ట్రీయ స్వయం సేవక్ శత జయంతి ఉత్స వాలు శుక్రవారం నిర్వహించారు. విజయ దశమి ఉత్సవంలో ముఖ్య వక్త కరీంనగర్ జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1925 ప్రారంభమైందని అన్నారు.2025 విజయ దశమి నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందని అన్నారు. శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రాబోయే రోజులలో జనజాగరణ,హిందూ సమ్మేళనాలు,యువకుల సమ్మేళనాలు,ప్రతిష్ట వ్యక్తుల సమ్మేళనాలు విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి తాటికొండ అంజయ్య,ఖండ కార్య వాహ తాటి పెళ్లి మహేష్,ఖండ వ్యవస్థ ప్రముఖ్ కాసుపాక కిషన్,సేవ ప్రముఖ్ బొల్లం ధనుంజయ,బాలనాగచారి, పల్లె లక్ష్మణ్,కాసం మహేష్, సింగిరెడ్డి రమణారెడ్డి,కుంభం సూర్యనారాయణ పాల్గొన్నారు.

## మూడో రోజు అన్నదాన కార్యక్రమం

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా పట్టణంలోని గాంధీనగర్, మార్కెట్ ఏరియా శ్రీ తుల్జా భవాని సేవా సమితి ఆధ్వర్యంలో మూడవ రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని దాతలు ఆడెపు మురళీశారద గారు ప్రారంభించారు. అమ్మ వారు లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం చేస్తున్నారు . అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో శ్రీ తుల్జా భవానీ సేవా సమితి గౌరవ అధ్యక్షులు గుండ్లపెల్లి పూర్ణచందర్ , అధ్యక్షులు వలస చంద్రశేఖర్ , ప్రధాన కార్యదర్శి సావ పురుషోత్తం, అమర్నాథ్ , సభ్యులు అన్నల్ దాస్ సాయిలు, లక్ష్మీనారాయణ, రవిందర్ , శ్రీకాంత్ , లక్ష్మీనారాయణ, చిదుర స్నేహిత్, భక్తులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల డిపోలో బతుకమ్మ సంబరాలు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త:



సిరిసిల్ల డిపో ఆధ్వర్యంలో డిపో మేనేజర్ ప్రకాశరావు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లా డుతూ తెలంగాణ సంస్కృతి బతుకమ్మ సంబరాలను మహిళా కండక్టర్లు సిబ్బంది బతుకమ్మను తీర్చి బతుకమ్మ ఆటపాట నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో వర్ధిల్లాల్. బాపురెడ్డి. నందం. పంత్య. కానిస్టేబుల్ భూపతి. ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పెద్దపల్లి జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో ప్రిన్సిపల్ జి.రవీందర్ రెడ్డి అధ్యక్షతన మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్ జరిగింది. విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులతో కళాశాల గత సంవత్సరం రిజల్ట్, ఉత్తమ ఫలితాలు, ప్రస్తుతం సిలబస్ పూర్తి చేసుకున్న విధానం, ఎఫ్ఆర్ఎస్ విద్యార్థిని విద్యార్థుల డ్రెస్ సెన్స్, హెయిర్ సెన్స్, క్రమశిక్షణ మొద్దలైన అంశాలపై తల్లిదండ్రులతో చర్చించారు. తల్లిదండ్రుల సూచనలు, సలహాలు రికార్డు చేశామని, తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉత్తమ ఫలితాల సాధనకు పిల్లలను తప్పకుండా కళాశాలకు హాజరయ్యే విధంగా చూడాలని, కళాశాల అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న మౌలిక వసతుల కల్పనకు సంబంధించి వివరాలను తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎ.శంకరయ్య, జి.సుధీర్, జి.నరసింహ రాజు, మమత, రాజేంద్ర ప్రసాద్, పి.రవీందర్ రెడ్డి, ఈ.రవి, వి.రజిత తదితరులున్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ రైతాంగ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేజీ టు పీజీ ఆవరణలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆమె స్ఫూర్తిగా ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రజక సంఘం మండల ప్రధాన కార్యదర్శి గూడెపు రవి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా, రజక సంఘం పట్టణ అధ్యక్షులు బాల బూదయ్య, ఉపాధ్యక్షుడు దీటి నరసింహులు, కోశాధికారి రమేష్, ప్రధాన కార్యదర్శి అశోక్ లతోపాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త :

ఇల్లంతకుంట మండల కేంద్రంతో పాటు పెద్ద లింగాపూర్ గ్రామంలో సాకలి ఐలమ్మ జయంతిని నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చిట్యాల (చాకలి)ఐలమ్మ ఆశయాలను మరియు ఆమె పోరాట స్ఫూర్తిని పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా బాధ్యులు గన్నెరం నర్సయ్య,పెద్దలింగాపూర్ తాజా మాజీ సర్పంచ్ గొడిసెల జితేందర్ గౌడ్,రజక సంఘం అధ్యక్షులు శనిగరం కొమురయ్య,నాయకులుసావణ పెళ్లి రాములు,సామ నరసింహా రెడ్డి,తడకపెల్లి రాములు,శనిగరం చంద్రయ్య, శ్రీనివాస్,వెంకటేష్,రాములుపాల్గొన్నారు.

## ముస్తఫ నగర్ లో వైద్య శిబిరం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం ముస్తాఫ నగర్ గ్రామంలో స్వస్థ్ నారి, శశక్త పరివార్ అభియాన్ లో భాగంగా శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు, గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు నిర్వహించి, మాతా శిశు సంరక్షణ, బిపి, షుగర్, క్యాన్సర్ సంబంధించిన వ్యాధులపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో వైద్యాధికారి హేమ శిల్ప, ఏఎన్ఎంలు జ్యోతి, విజయ, ఆశా వర్కర్లు జ్యోతి రాణి విజయ లత మాజీ వార్డు సభ్యుడు బండ రమేష్ లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం అధికారులకు శిక్షణ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:

ఎన్నికల కమిషన్ సూచన మేరకు త్వరలో జరుగబోయే ఎంపీటీసీ,జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికల నిర్వహణ కోసం శుక్రవారం అధికారులకు శిక్షణ ఏర్పాటు చేశారు. స్థానిక రాజరాజేశ్వర కళ్యాణ మండపములో జరిగిన ఒక్క రోజు శిక్షణలో199 మంది గాను 194 పోలింగ్ అధికారులకు,78 గాను 68 మంది అదనపు పోలింగ్ అధికారులు శిక్షణ పొందినట్లు మాస్టర్ శిక్షకులు సందీప్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,ఆయా శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



# బతుకమ్మ సంబరాలకు మహిళలు తరలి రావాలి

### మంత్రి సీతక్క, సునీతారావు పిలుపు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

బతుకమ్మ సంబరాలకు మహిళలు తరలి రావాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అధ్యక్షతన జిల్లా అధ్యక్షురాళ్లతో సమావేశం నిర్వహించగా, ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా పంచాయతీరాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్కహాజరయ్యారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి తెలిపారు. కాగా ఈ సమావేశం కు హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సాధికారిత. మహిళల బలోపేతం పై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని విజయలక్ష్మి తెలిపారు. అలాగే సెప్టెంబర్ 29 సరూర్నగర్ లో జరిగే బతుకమ్మ సంబరాలకు భారీ ఎత్తున మహిళలు తరలివచ్చి పాల్గొనాలని పిలుపునిచ్చారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో గిన్నిస్ రికార్డు స్థాయిలో 10 వేల బతుకమ్మలతో వేడుకలు నిర్వహించడం జరుగుతుందని మంత్రి సీతక్క, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు అన్నారన్నారు. తెలంగాణ సాంస్కృతిక గౌరవాన్ని ప్రపంచానికి చాటే ఈ వేడుకలు, తెలంగాణ యొక్క విశిష్టత తెలియపరిచే విధంగా మహిళలు రావాలని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అయా జిల్లాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు పాల్గొన్నట్లు విజయలక్ష్మి తెలిపారు.



---

# జనాభా ప్రాతి పదికన యాదవులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం

### గనవేని మల్లేష్ యాదవ్

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జనాభా ప్రాతి పదికన ప్రభుత్వాల పరంగా, పార్టీల పరంగా, కుల సంఘాల పరంగా యాదవులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడుగనవేని మల్లేష్ యాదవ్ అన్నారుజగిత్యాల మండలం రూరల్ ఉప్పరి పేట యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని ఉప్పరి పేట యాదవ సంఘ భవనంలో నిర్వహించారు సమావేశంలో జిల్లా ముఖ్య సలహాదారు చిర్రం ప్రకాష్ యాదవ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మ్యాదరవేని రామాంజనేయులు పన్నాల హరీష్, అరికంటి సాగర్, అలిశెట్టి బుచ్చి రాములు, బర్ల మధు, చెండి కొమురయ్య, బండ శేఖర్, గంగణవేని శంకర్, జక్కుల రాజేష్ జగిత్యాల పట్టణ నాయకులు. బడే అనిల్, మానుక కన్నయ్య నీలం మోహన్, వెంకటేష్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం, న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు అనంతరం ఉప్పరి పేట యాదవ సంఘ సభ్యులు మొత్తం 102 మంది, సభ్యత్వం తీసుకోగ వారికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులు అందించారు ఈ కార్యక్రమంలో ఉప్పరి పేట యాదవ సంఘ పెద్ద మనుషులు సభ్యులు. గడ్డం గంగన్న ఎక్కల్దేవి చిన్న గంగారాం, గడ్డం గంగారెడ్డి, కుడుకల సాయిలు, పుల్లే భూమయ్య కాసావేణి మహేష్, ఎక్కల్ దేవి గంగారాం, మానుక గోపాల్, మానుక గంగన్న ఎక్కల్ దేవి రాజన్న, తిరుపతి, మధు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

---

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విజయవంతంగా

# తల్లిదండ్రులు అధ్యాపకుల సమావేశం

**బీర్ పూర్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో తల్లిదండ్రులు అధ్యాపకుల ఆత్మీయ సమావేశం విజయవంతంగా నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ వంగల తెలిపారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధిలో అధ్యాపకులతోపాటు తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండాలని అదేవిధంగా ప్రభుత్వము ఇంటర్ విద్యారంగంలో తీసుకువస్తున్న నూతన మార్పులను ముఖ్యంగా డిజిటల్ క్లాసులు ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ మరియు కళాశాల మరమ్మత్తుల కోసం నిధుల కేటాయింపు మొదలైన వాటి గూర్చి వివరించడం జరిగిందన్నారు. విద్యతోపాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కొరకై ప్రతివారం మూడు క్లాసులు, ఆటలు, యోగ, ధ్యానము కొరకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

---

# విద్యార్థుల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులు అధ్యాపకులు సమిష్టిగా కృషి చేయాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆలియా మక్సూద్ అన్నారు. కళాశాలలో చదువుకుంటున్న బాలికల తల్లిదండ్రులతో శుక్రవారం అధ్యాపకులు సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థుల అభివృద్ధికి ఇంటర్మీడియట్ బోర్డ్ ఆధ్వర్యంలో నూతనంగా అనేక కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. తరగతి గదులలో సీసీ కెమెరాల ఏర్పాటు, ముఖ గుర్తింపు హాజరు పద్ధతి, ఫిజిక్స్ వాలా, మెడిటేషన్ తరగతుల నిర్వహణ, క్రీడా పరికరాల కొనుగోలుకు నిధుల కేటాయింపు, ప్రోగ్రెస్ కార్డుల ద్వారా విద్యార్థుల ప్రగతికి సంబంధించిన సమాచారాన్ని అందించడం తదితర కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నట్లు అధ్యాపకులు తల్లిదండ్రులకు వివరించారు. బాలికల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల సహకారాన్ని కోరారు.

---

### విద్యుత్ అధికారుల ఆధ్వర్యంలో

# కోలాహలంగా బతుకమ్మ సంబురాలు

**జగిత్యాల ప్రభాత వార్త:**

జగిత్యాల సర్కిల్ టీజీ ఎన్ పిడిసిఎల్ సంస్థ ఆధ్వర్యంలో పద్మనాయక కల్యాణ మండపంలో శుక్రవారం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టరు బిఎస్ లత మరియు విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ సుదర్శనం గార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులు కుటుంబ సమేతంగా హాజరయ్యి పాటలు పాడుతూ , దాండియా ఆడుతూ బతుకమ్మ సంబరాలు కోలాహలంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈ లు గంగారాం, మధుసూదన్, గోపీ కృష్ణ, ఎస్ఏవో తిరుపతయ్య , ఏవో శ్రీనివాస్ జిల్లా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు



---

# జగిత్యాల వార్త

# మన సంస్కృతి, సాంప్రదాయాల ప్రతీక బతుకమ్మ

### -ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు
### -సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పిన విద్యార్థుల ఆటపాటలు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**




జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని కళాశాల ఆవరణలో బతుకమ్మ ఆట పాటలతో, పూలతో సాంస్కృతిక వాతావరణాన్ని అలరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ కే. వేణు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పాటు జరుపుకోవడం మన తెలంగాణ సాంప్రదాయమని ఈ పండుగ కొత్త తరానికి సంస్కృతిని పరిచయం చేస్తుందని తెలిపారు. విద్యార్థులు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి వేదికను సందడితో నింపారు. వాలంటీర్లు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై బతుకమ్మ పండుగను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బండ్ల భాస్కర్, ఉపాధ్యాయులు జైపాల్ రెడ్డి, ప్రమోద్, బాలకృష్ణ రెడ్డి, జయశీల, అనిల్, తిరుపతి, నర్సయ్య, సుమన్, శ్యాం కుమార్, దీక్షిత పాల్గొన్నారు.

---

### చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో

# పాల్గొన్న దావ వసంత సురేష్

**జగిత్యాల ,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ చల్ గల్ మోరపెల్లి గ్రామాలలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొన్నారు. ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి ఐలమ్మ ఆశయ సాధనలో మనం భాగస్వాములము కావాలన్నారు. అనంతరం మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం అని భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం రచరిక విముక్తి కోసం పెత్తందారులపై పోరాటం చేసిన ధీర వనితగా నిలిచారని ఆమె పోరాట పటిమ సాయుధా రైతాంగా పోరాటం కు బాటలు వేసి తెలంగాణ రాష్ట్ర సాధనకు మార్గదర్శకంగా రాష్ట్ర ఏర్పాటు కల కేసీఆర్ నాయకత్వం లో సాకరం అయిందన్నారు మహనీయుల త్యాగాలను ప్రజలకు తెలిపేందుకు కేసీఆర్ మహనీయుల జయంతి, వర్ధంతి లను అధికారికంగా నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి సర్పంచ్ ఎల్ల గంగనర్స్ రాజన్న ఉపసర్పంచ్ పద్మ తిరుపతి నాయకులు కమలాకర్ రావు పులిశెట్టి శ్రీనివాస్ గంగారం తిరుపతి గౌడ్ లింగారెడ్డి అబ్దుల్ రాజి రెడ్డి యాల్ల మహేష్ పెండెం శ్రీనివాస్ బాలే చందు రజక సంగం పెద్ద మనుషులు గంగన్న గంగాధర్ మొరపెల్లి రజక సంఘం అధ్యక్షుడు లింగన్న సంఘ సభ్యులు ముత్యం భీమ్ రాజ్ పెద్ద రాజం శంకర్ భీమయ్య సందీప్ రాజేశం

# యశోదలో ఎంఆర్ లినాక్ తోమెరుగైన చికిత్స

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

ఖచ్చితత్వం,అనుకూలత కీలకమైన ఆంకాలజీలో చికిత్స నమూనాలను ఎలా మార్చగలవో ఎంఆర్ లినాక్ ఒక శక్తివంతమైన ఉదాహరణ అని హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ క్లినికల్ డైరెక్టర్, రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సునీత తెలిపారు.శుక్రవారం కరీంనగర్ పట్టణంలోని యశోద మెడికల్ సెంటర్‌లో ప్రెస్ మీట్ నిర్వహించి ఆమె మాట్లాడారు.యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ లో ఎంఆర్ లినాక్‌లో చికిత్స పొందిన 300కి పైగా కేసులను విజయవంతంగా పూర్తి చేయడంతో ఒక మైలురాయిని సాధించిందన్నారుప్రాణాంతక పరిస్థితులలో చికిత్స చేయడంలో అసమానమైన ఖచ్చితత్వాన్ని ఈ మిషన్ అందిస్తుం దన్నారు .హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ భారతదేశంలో మొట్టమొదటిసారిగా హైటెక్ సిటీ బ్రాంచ్ ఎలెక్ట్రా యూనిటీ ఎంఆర్ లీనాక్ నుప్రారంభించిందన్నారు. ఇది రెండు అదునాతన వ్యవస్థలు ఎంఆర్ఐ,లీనియర్ యాక్సిలరేటర్లను అనుసంధానించి ఖచ్చితమైన క్యాన్సర్ చికిత్సను అందించే సంచలనాత్మక సాంకేతిక పురోగతికి మార్గం సుగమం చేస్తుందనీ వివరించారు.మెదడు, కాలేయం, ప్రోస్టేట్, రెక్టల్ క్యాన్సర్లు,గర్భాశయ క్యాన్సర్లు శరీరంలోని అనేక మృదు కణజాల కణితులకు ఎంఆర్ఐ ప్రమాణ పరిశోధనగా నిరూపించబడిందన్నారు. ఎందుకంటే ఇతర ఇమేజింగ్ పద్ధతులతో పోలిస్తే దాని ఉన్నతమైన మృదు కణజాల వ్యత్యాసం కారణంగా, కణితి చుట్టుపక్కల సాధారణ నిర్మాణాల మధ్య స్పష్టమైన సరిహద్దులను చూపిస్తుందన్నారు. ఎంఆర్ లినాక్, మాగ్నెటిక్ రెసొనెన్స్ ఇమేజింగ్ (ఎంఆర్ఐ) ఇమేజింగ్ సామర్థ్యాలను, రేడియేషన్ థెరపీని అందించడానికి లీనియర్ యాక్సిలరేటర్ (లినాక్) ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ హైబ్రిడ్ టెక్నాలజీ క్యాన్సర్ చికిత్సలో అనేక ప్రయోజనాలను అందిస్తుందన్నారు. అవసరమైన లక్ష్య కణజాలాలకు గరిష్ట రేడియేషన్ అందించవచ్చని తెలిపారు..ప్రెస్ మీట్ లో యశోద హాస్పిటల్ డాక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు..





# కరీంనగర్ వార్త

## చాకలి ఐలమ్మకు ఘన నివాళి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి.. చాకలి ఐలమ్మ అని, ఆమె



పోరాట స్ఫూర్తి ఆదర్శనీయమని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రతిమ మల్టీప్లెక్స్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, రజక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రాచకొండ నరేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తకొండ రాజయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్, రాచకొండ కొమురయ్య ,డ్రై క్లీనింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భూత్కూరి శివకృష్ణ ,కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో రోబోటిక్స్ వర్క్ షాప్..

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మండలం లోని ఎల్ యం డి కాలనిలో గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజులపాటు రోబోటిక్స్ వర్క్ షాపు సెప్టెంబర్ 22 నుండి 27.9.2025 వరకు కొనసాగనుంది హైదరాబాదుకు చెందిన ఎమ్మెస్సార్ ఎడిసాఫ్ట్ టెక్నాలజీస్ సంస్థకు చెందిన సురేష్,హరిప్రసాద్ రిసోర్స్ పర్సన్స్ రోబోటిక్స్ పై శిక్షణ అందిస్తున్నారు. ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత యుగంలో రొమాంటిక్స్ ఆటోమేషన్ రంగాల్లో నైపుణ్యము విద్యార్థుల కేరీర్ కు బలమైన పునాదిగా నిలుస్తుందని, ఈ తరం వర్క్ షాప్ లు విద్యార్థులకు కొత్త అవకాశాలను పరిచయం చేస్తాయి అని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా నూతన సాంకేతికలపై అవగాహన పెంచుకోవాలి సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణ చేయడం విద్యార్థుల ప్రధాన లక్ష్యంగా ఉండాలి అని సూచించారు. ఈసీ విభాగాదిపతి డాక్టర్ ఎస్ నరేష్ కుమార్ మాట్లాడుతూ ఈ రోబోటిక్స్ సాంకేతిక విజ్ఞానాన్ని అన్ని రంగాలలో ఉపయోగించుకున్నారని, రోదసిలోని శాటిలైట్లను కూడా పంపించుటలో ఇది ముఖ్యమైన పాత్ర వహించుచున్నాదని తెలియజేస్తూ ఈ వర్క్ షాపు విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రిన్సిపాల్, చైర్మన్ రమేష్ రెడ్డి ఈసీ విభాగం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## జాతీయ స్థాయి క్రీడలకు గురుకుల విద్యార్థి ఎంపిక..

### విద్యార్థి వేణు ను అభినందించిన ప్రిన్సిపాల్ జగన్నాథం..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి వేణు సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం శుక్రవారం తెలిపారు. జనగామ జిల్లా కోనూరులో ఈనెల 13 నుండి 15 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీల్లో పాఠశాల విద్యార్థి వేణు ప్రతిభను కనబరిచి తృతీయ స్థానం సాధించారు. జాతీయస్థాయి క్రీడా పోటీలు తమిళ నాడులోని దిండిగల్లో పీఎస్ఎన్ఏ కళాశాలలో ఈనెల 25 నుండి 28 వరకు జరిగే పోటీల్లో పాఠశాల విద్యార్థి వేణు పాల్గొనున్నట్లు తెలి పారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి వేణును పాఠశాల ప్రిన్సిపాల్ జగన్నాథం, ప్రత్యేకంగా అభినందించి, జాతీయ స్థాయిలో రాణించి పాఠశాలకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఆది. కొమురయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం. రేణుక అధ్యాపకులు, అశోక రెడ్డి, శివప్రసాద్, మనోహర్, ఉపాధ్యాయ కార్యదర్శి నరసింహ చారి, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్, శివప్రసాద్ ఉపాధ్యాయ బృందం విద్యార్థి వేణు అభినందించారు.



## బిజెపి రాష్ట్ర కోశాధికారి వాసుదేవరావుకు ఘన స్వాగతం

కరీంనగర్ టౌన్ ప్రభాత వార్త.

బిజెపి రాష్ట్ర కోశాధికారిగా బాధ్యతలు చేపట్టి తొలిసారిగా శుక్రవారం కరీంనగర్ కు వచ్చిన దేవకీ వాసుదేవరావుకి వాసవి కన్యాకావరవేంశ్వరి ఆలయంలో శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బిజెపి వైశ్య సంఘ నాయకుడు కన్న కృష్ణ,వాసవి మాత టెంపుల్ చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్,పట్టణ ఆర్యవైశ్య సంఘం ట్రెజరర్ సుద్దాల వెంకటేష్ కొలిపాక శ్రీనివాస్, కాచం రాజేశ్వర్, నవీ,రాచమళ్ళ భద్రయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## నేటి తరానికి చాకలి ఐలమ్మ మార్గదర్శకం..

### మాజీ జెడ్పీటిసి శేఖర్ గౌడ్,

మానకొండూర్,ప్రభాతవార్త :

నేటి తరానికి చాకలి ఐలమ్మ జీవితం ఒక మార్గదర్శకమని మానకొండూరు మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మాజీ జెడ్పిటిసి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్ల పెల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, దీరవనిత వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని పల్లె మీద బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ సాయుధ పోరాటంతో పెత్తందారు అణిచివేతను వ్యతిరేకిస్తూ సమానత్వం కోసం పోరాడిన మహా గొప్ప మహానియురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ తెగువని చాటి చెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో పడాల సత్యనారాయణ గౌడ్, గడ్డం సంపత్, కొత్తకొండ నాగరాజు, పిండి సందీప్, బొజ్జ రమేష్, పిట్టల నరేష్, తాళ్ల రవీందర్ పాల్గొన్నారు.



## పోలీసు కమీషనరేట్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు..

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కార్యాలయములో గురువారం ఘనంగా నిర్వహించారు.కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా సీపీ మాట్లాడుతూ నిరంకుశంగా వ్యవహరించిన రజాకార్లకు, జమీందార్లకు, దొరలకు వ్యతిరేకంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఆమె చేసిన పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన భూపోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ (పరిపాలన), భీంరావు (ఏ.ఆర్.), ఏసీపీలు మాధవి, యాదగిరిస్వామి ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.



# జమ్మికుంటలో ఫస్ట్‌క్లాస్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటుకు మంత్రి పొన్నంకు విన్నవించిన న్యాయవాదులు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లాలో అతిపెద్ద వ్యాపారకేంద్రమైన జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఫస్ట్‌క్లాస్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు కమ్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాలకు చెందిన న్యాయవాదులు శుక్రవారం హైద్రాబాద్‌లోని బిసి సంక్షేమ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ విషయంలో ప్రణవ్‌బాబు జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలో పెద్ద సంఖ్యలో గ్రామాలు ఉన్నాయని, హుజురాబాద్ పరిధిలో జరుగుతున్న అత్యధిక కేసులు ఈ ప్రాంతానికి చెందినవేనని, జమ్మికుంటలో ఏర్పాటు చేయడం వల్ల అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందని ప్రణవ్‌బాబు మంత్రికి విన్నవించారు. దీనికి స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి, జమ్మికుంటలో కోర్టు మంజూరు అయ్యే విధంగా ప్రయత్నం చేస్తానని న్యాయవాదులందరికి మంత్రి భరోసా ఇవ్వడం జరిగినట్లు సీనియర్ అడ్వకేట్లు హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నూతల శ్రీనివాస్, మొలుగూరి సదయ్యలు వెల్లడించారు. జమ్మికుంటలో మున్సబ్ మేజిస్ట్రేట్ కమ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను ఏర్పాటు చేయాలని ఉమ్మడిగా ఈ ప్రాంతానికి చెందిన 30మంది న్యాయవాదులు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మెమోరండం ఇవ్వడం జరిగింది. న్యాయస్థానాల ఏర్పాటుకు జమ్మికుంట పట్టణం అన్ని విధాల యోగ్యతలు కల్గి ఉందని, గతంలో కొందరి నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతంలో న్యాయస్థానాల సముదాయం ఏర్పాటు కాలేకపోయిందని, ఇప్పుడైన రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఈ మూడు మండలాల ప్రజానికానికి న్యాయం జరుగుతుందని న్యాయవాదులు ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వంగల పవన్‌కుమార్, యేబూషి లింగారెడ్డి, నక్క సత్యనారయణ, రావిగంటి మధు, పిట్టల రాజేష్, అబ్బరవేన రాజ్‌కుమార్, ఎంగల లింగామూర్తి, గూడెపు వంశీకృష్ణ, తాళ్ల శ్రీనివాస్, గుండ వరప్రసాద్, మారపల్లి శ్రీధర్, దూడపాక శ్రీనివాస్, గోపరాజు రాకేష్‌కుమార్‌లతో పాటు పలువురు న్యాయమూర్తులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం.. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పిలుపు..

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ జైలుకు వెళ్లడం తప్పదు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ఆమె పొరాట ప్రతిమ ఆమె ఆశయాలు, ఉద్యమస్ఫూర్తిని తెలంగాణ జాతి కడదాక కొనసాగించాలని



ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిమ్మటూరి సాయికృష్ణ ఆధ్వర్యంలో హుజురాబాద్‌లో జరిగిన ఐలమ్మ జయంతి కార్యాక్రమానికి రాష్ట్ర టిపిసిసి ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ముఖ్య అతిథిగా హజరైయ్యారు. చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆ పక్కనే ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నాటి నుండి తెలంగాణ ఆవిర్భావం వరకు జరిగిన నష్టాలను దృష్టిలో పెట్టుకుని చాకలి ఐలమ్మ పొరాట స్ఫూర్తితో సబ్బండ వర్గాలు సుదీర్ఘంగా చేసిన పొరాటాల వల్ల ప్రత్యేక రాష్ట్ర ఆవిర్బావించిందని, ఆమె పేరు చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ విశ్వవిద్యాలయానికి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి గౌరవించుకుందామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఆవినీతి అక్రమాలపై న్యాయవిచారణ జరుగుతుందని, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జైలుకు వెళ్లక తప్పదని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జోస్యం చెప్పారు. రాష్ట్రంలో ఏదైన స్థలంలో పేరు పెట్టవల్సి వస్తే.. చాకలి ఐలమ్మ పేరు పెట్టి రానున్న తరాలకు ఉద్యమ స్ఫూర్తిని నింపాలని ఎమ్మెల్సీ వెంకట్ అన్నారు. విద్యార్థి ఉద్యమాల నుండి ఎన్ఎస్‌యూఐ ద్వారానే కాంగ్రెస్ రాజకీయాలలోకి అడుగు పెట్టానని, పుట్టింది కాంగ్రెస్ పార్టీలోనే, చచ్చేంత వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని బల్మూరి వెంకట్ తేల్చిచెప్పారు. చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల తొలగింపుపై ఎమ్మెల్సీ వెంకట్ స్పందిస్తూ, తనది విశాల హృదయమని, పంతాలు, పట్టింపులకు పోనని, ఫ్లెక్సీల తొలగించిన వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని వెంకట్ అన్నారు. రాజకీయాలలో ప్రజసమస్యలపై పొరాటాలు చేయడం తన ప్రథమ ధ్యేయమని, ప్రజాప్రభుత్వం ప్రజాసంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవడమే తన ముందున్న కర్తవ్యమని వెంకట్ తేల్చిచెప్పారు.

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జైలుకు వెల్లడం తప్పదు..

హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్దిని పట్టించుకోకుండా అసత్య ప్రచారాలు హైద్రాబాద్ వేదికగా చేస్తూ, ఐదు సంవత్సరాల కాలం గడపబోతున్నాడని హుజురాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలన అభివృద్ధి అని, హుజురాబాద్ అభివృద్ధిపై రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కౌశిక్‌రెడినడ మాట్లాడుతున్న వ్యాఖ్యలు హస్యాస్పదమని ఎమ్మెల్సీ బల్మూరి వెంకటన తీవ్ర అగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృషిస్ట సారించిందని, రాజకీయాలు చేయడం ఇది సమయం కాదని, ఎన్నికలప్పుడే రాజకీయాలు ఉంటాయని ఎమ్మెల్స వెంకట్ స్పష్టం చేసారు. పట్టణాల అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హుజురాబాద్ , జమ్మికుంట పట్టణాలకు వరమన్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఈ విషయాన్ని తన ఘనతగా చెప్పుకుంటున్న తీరు సిగ్గుచేటన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక పథకాలలో అనేక విధాల ఆవినీతి జరిగిందని, దీనిపై విచారణ జరిపిన అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటి రామారావు జైలుకు వెల్లకతప్పదని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల కోసమే పొరాటం చేస్తానని, తాను కాంగ్రెస్ పార్టీలో ఉంటానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి మరింత కృషి చేస్తానని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కొలిపాక సారయ్య, కొలిపాక శంకర్, గోపు వెంకటేశ్వర్లు, బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కొండాల్ రెడ్డి, సొల్లుబాబు, సునీత, పుష్పలత, రజక సంఘం మహిళా అధ్యక్షురాలు కొలిపాక లక్ష్మి, ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రమ, ప్రజా సంఘాల నాయకులు పల్కాల ఈశ్వర్‌రెడ్డి, మొలుగూరి ప్రభాకర్, సదానందం, వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావులతో పాటు పలు రాజకీయ పార్టీల నేతలు వందలాదిగా పాల్గొన్నారు.






# లలితా మహాత్రిపుర సుందరిదేవి ఆలయ అభివృద్ధి నా బాధ్యత..

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర టిపిసిసి ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో సుడిగాలిలా పర్యటించారు. సింగాపూర్, హుజురాబాద్, శాలపల్లి-ఇందిరానగర్, కొత్తపల్లి, జమ్మికుంట ప్రాంతాలలో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. శాలపల్లి-ఇందిరానగర్‌లోని శ్రీ లలితా త్రిపుర సుందరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కళ్యాణ రాం శర్మ, కార్తిక్ శర్మల విజ్ఞప్తి మేరకు స్పందించిన ఎమ్మెల్సీ వెంకట్ సంవత్సర కాలంలో అమ్మవారి ఆలయ అభివృద్ధికి సంపూర్ణంగా నిధులు కేటాయించి, అభివృద్ధి చేస్తానని, వచ్చే యేడు ఉత్సవాలకు కన్నుల పండుగగా ఘనంగా జరిగేటట్లు ఏర్పాట్లు చేస్తానని అమ్మవారి ఆలయంలో, అమ్మవారి సాక్షిగా ఎమ్మెల్సీ ఆలయ నిర్వాహకులకు అభయం ఇచ్చారు. ఈ సందర్బంగా వెంకట్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలోని సబ్బండ వర్గాల ప్రజలు సుఖ



శాంతులతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆయన ప్రార్థించినట్లు తెలిపారు. తాను హామీలు ఇచ్చే నాయకుడని కాదని, ప్రజలు కొలుచుకునే అమ్మవారికి చేసే భాగ్యం ప్రజల పక్షాన నాకు దొరకడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్సీ వెంకట్ అన్నారు. కొందరు ఎన్నికలకు ముందు నియోజకవర్గానికి వెయ్యికోట్ల రూపాయలు తెస్తానని చెప్పి, ఇచ్చిన హామీలు ఎక్కడ కనిపించడం లేదని ఎమ్మెల్సీ వెంకట్ తీవ్రంగా దుయ్యబట్టారు. అనంతరం జమ్మికుంట పట్టణంలోని దివంగత మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ఇంటికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కొత్తపల్లి, హౌసింగ్‌బోర్డు కాలనీలోని దర్గామాత మంటపాలను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. హౌసింగ్‌బోర్డు కాలనీలో ఎమ్మెల్సీ వెంకట్‌కు శాలువాతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా హుజురాబాద్ పట్టణంలో నవరాత్రి ఉత్సవాలలో దుర్గమాత మంటపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందిరానగర్‌లోని లలితా త్రిపుర సుందరి దేవి ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్సీ కోటా నుండి నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హామీ ఇవ్వడం పట్ల శాలపల్లి-ఇందిరానగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమాలలో ఆలయ నిర్వాహకురాలు వాణి, ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, గుడిపాటి జయపాల్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, తుమ్మేటి ప్రవీణ్‌రెడ్డి, ఎగ్గని శ్రీనివాస్, చిన్నాల శ్రీకాంత్, సలీంపాషాలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.

# వర్షానికి కూలిన ఇల్లు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెంకుటిల్లు కూలిన సంఘటన హుజురాబాద్ మండలంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో గురువారం రాత్రి



కురిసిన వర్షానికి ముప్పు స్వామి ఇల్లు పాక్షికంగా కూలిపోయింది. కాగా ఈ సంఘటనలో ఎవరికి గాయాలు కాలేదు. మధ్య తరగతికి చెందిన తనకు కూలిన ఇల్లు తిరిగి నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని స్వామి కోరారు.

# మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక

పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్

రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా

చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీకని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. తెలంగాణ వీర వనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం సిపి అంబర్ కిషోర్, అధికారులు, సిబ్బంది చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ పెత్తందార్ల దురాగతాలను, ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్‌లకు వ్యతిరేకంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఎఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు భీమేష్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, సిపిఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఎఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ సిబ్బందిని పస్తులుంచకుండా బకాయి వేతనాలు చెల్లించాలి

-యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

సీపల్లి రవీందర్, ఎండి.ఖాజా

-పెద్దపల్లి కలెక్టరేట్ ముందు ధర్నా, కలెక్టర్‌కు వినతి


పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణలో అతి ముఖ్యమైన దసరా రోజున గ్రామ పంచాయితీ సిబ్బందిని పస్తులుంచకుండా గత 3 నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలనిసిఐటియు అనుబంధ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీపల్లి రవీందర్, ఎండి.ఖాజా డిమాండ్ చేశారు. పెద్దపల్లి కలెక్టరేట్ ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం పంచాయితీ సిబ్బంది వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల బ్యాంక్ అకౌంట్‌లో జమా చేయాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ వర్కర్ పని విధానం వలన ప్రమాదాలు జరిగి మరణిస్తున్న కార్మికులకు రూ.20 లక్షల నష్ట పరిహారం ప్రకటించాలని, లేకపోతే జీఓ నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయితీ ఉద్యోగ, కార్మికుల సేవలను గుర్తించాలని, పంచాయితీ సిబ్బంది 3 నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని, దసరా పండుగ సందర్భంగా సిబ్బందికి బట్టలు, సబ్బులు, నూనెలు ఇతర సేఫ్టీ పరికరాలను అందించాలని, ప్రమాదాలలో మరణించిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని, వారి స్థానంలో కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల లచ్చయ్య, పైడిపల్లి నాగయ్య, సహాయ కార్యదర్శులు నాగేశ్వర్, కమిటీ సభ్యులు కవంపల్లి దేవేందర్, భీమయ్య, ప్రేమ్ కుమార్, భాస్కర్, శంకర్, అప్పర్, మల్లేష్, రాజేష్, అశోక్, కార్మికులున్నారు.

# బొగ్గు గని కార్మికులకు రూ.1.03లక్షల వార్షిక బోనస్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



బొగ్గు గని కార్మికులు ఇచ్చిన మద్దతు, కార్మిక సంఘాల ఐక్యతతో బొగ్గు గని కార్మికులకు ఈ సంవత్సరం రూ.1.03 లక్షల వార్షిక (పిఎల్ఆర్) బోనస్ అందనుందని సిఐ టీయూ నాయకులు, స్టాం డర్డైజేషన్ కమిటీ సభ్యుడు డిడి. రామానందన్ తెలిపారని సిఐటియు రాష్ట్ర జనరల్ సెక్రటరీ, జేబీసీసీఐ సభ్యుడు మంద నరసింహా రావు, ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐసిడబ్ల్యూఎఫ్) సభ్యులు కుంట ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోల్ ఇండియాలో 2024 2025 సంవత్సరం వచ్చిన లాభాలపై సెప్టెంబర్ 25న, బోనస్‌లపై చర్చించడానికి స్టాండర్డైజేషన్ కమిటీతో కోల్‌కత్తాలో సమావేశం జరిగిందని తెలిపారు. సుదీర్ఘ చర్చల అనంతరం రూ.1లక్ష 3వేలు ఇచ్చేందుకు నిర్ణయం జరిగిందని పేర్కొన్నారు. గత సంవత్సరం కంటే పెరుగుదల రూ.8,750 ఉండగా ఈ సంవత్సరం పెరుగుదల రూ.9,250 పెంచుకోవడం జరిగిందని తెలిపారు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో 30 మస్టర్లు చేసిన ప్రతీ కార్మికుడు ఈ బోనస్‌కు అర్హుడుగా ఉంటారని తెలిపారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అతిపెద్ద మీటింగ్ ఏర్పాటు చేసి సింగరేణి సంస్థకు ప్రకటించిన లాభాల వాటాతో కార్మికులు అసంతృప్తితో ఉన్నారని, లాభాల వాటా విషయంలో పునరాలోచించాలని కాలయాపన చేయకుండా సర్క్యులర్‌ను వెంటనే విడుదల చేసి ఈ నెల 29లోపు కార్మికుల ఖాతాలో వేయాలని, అన్ని కార్మిక సంఘాల అభ్యర్థన మేరకు దసరా సెలవు మార్పుపై యాజమాన్యం స్పందించాలని డిమాండ్ చేశారు.

# వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం

- విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలి

-వివైఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్

జూలపల్లి,ప్రభాతవార్త:

విద్యార్థులు చదువుతో పాటుగా అన్ని రంగాల్లో మెళకువలు నేర్చుకోవాలని తద్వారా విజయతీరాలను చేరుకోవచ్చని విద్యార్థి యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ విద్యార్థులకు సూచించారు. ఈనెల 24న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలలో భాగంగా నేడు జూలపల్లి మండల కేంద్రంలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రదీప్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించడం అలవాటుగా చేసుకోవడం ద్వారా వాస్తవాలను గ్రహిస్తారని,శాస్త్రీయ దృక్పథం అలవడుతుందని తెలిపారు.మహనీయుల జీవితాలను అధ్యయనం చేయడం కారణంగా ప్రేరణ పొందుతారని అన్నారు.తల్లిదండ్రుల కలల సాకారం దిశగా కష్టపడాలని ఉద్బోధించారు.ఈ కార్యక్రమం యువజన సంఘాల సమితి నాయకులు నాగుల అన్వేష్,కోడూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించగా మేరుగు కనకయ్య,కంచి శ్రీనివాస్, సంతోష్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# పెద్దపల్లి వార్త

## దసరా, గాంధీ జయంతిని ఒకే రోజున జరుపుకోవడం అసాధ్యం

బిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త:



దసరా పండుగను, గాంధీ జయంతి రోజున బొగ్గు గని కార్మికులు జరుపుకోవడం అసాధ్యమైనదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజల సమైక్యత, సమగ్రత కోసం దసరా పండుగ సెలవు దినాన్ని మార్చాలని డిమాండ్ చేశారు. మహాత్ముడిని గౌరవిం చడానికి, కార్మికులు పోలీసు కేసుల్లో ఇరుక్కోకుండా చేయడానికి దసరా సెలవు దినాన్ని అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 3 లేదా, 1వ తారీకున ప్రకటించాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియాలోని పలు బొగ్గు సంస్థలలో కూడా దసరా సెలవు దినం తేదీని మార్చారని గుర్తు చేశారు. సింగరేణి కార్మికులు ఒకేరోజు రెండు పిహెచ్‌డిలు ఉండటం వలన ఆర్థికంగా కూడా నష్టపోతారనే విషయాన్ని గమనించాలని కోరారు. సింగరేణి ఛైర్మన్, రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్మిక కుటుంబాల సంక్షేమ దృష్ట్యా తక్షణమే తగు నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రతి రైతు పంట సాగు వివరాలను నమోదు చేసుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్ర విస్తీర్ణంలో సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలోని ప్రతి రైతు వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి ప్రస్తుత వానాకాలం సీజన్ లో సాగు చేస్తున్న పంటల వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా తప్పక నమోదు చేసుకోవాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ పంటల సాగు వివరాలు క్రాప్ బుకింగ్ చేసుకుంటున్నారని, ప్రతి ఒక్క రైతు వ్యవసాయ విస్తరణ అధికారులకు సహకరిస్తూ వారిని కలిసి సాగు చేస్తున్న పంట వివరాలు చెక్ చేసుకోవాలని లేకపోతే పంట అమ్మే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఈ అంశాన్ని రైతులు గమనించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దుర్గాదేవి మండపం వద్ద అన్నప్రసాద వితరణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని నర్సయ్యపల్లిలోని దుర్గా దేవి మండపం వద్ద దివ్య ఆధ్యాత్మిక వేడుకగా, దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కుంకుమ పూజ కన్నుల పండుగ గా నిర్వహించారు. గర్రెపల్లి మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్ శుక్రవారం దుర్గాదేవిని దర్శించుకుని అమ్మ వారి దీవెనలను పొందారు. పూజ అనంతరం గ్రామస్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భం గా పడాల అజయ్ మాట్లాడుతూ నవరాత్రులు ఆధ్యాత్మికతకు, సామూహిక ఐక్యతకు, గ్రామాభివృద్ధికి ఒక స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు. ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అజయ్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పురుషోత్తం రావు, అశోక్ రావు, నర్సయ్య పల్లి దేవీ నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



# రెండు కోట్ల ఉద్యోగాల భర్తీ ఇంకెప్పుడు?

**మోదీ ప్రభుత్వాన్ని యువత నిలదీయాలి**

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి నరేష్ పటేల్**

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి మండల కేంద్రంలో డివైఎఫ్ఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షులు ఏ అశోక్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశానికి హాజరైన జిల్లా అధ్యక్షులు డి నరేష్ పటేల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యువతకి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం 10 ఏళ్లలో యువతని మోసం చేస్తున్నారని వారు మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు, 2012లో 2.1 శాతం ఉన్న నిరుద్యోగం 2025 నాటికి 7.1 శాతానికి పెరిగింది అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవలసిన కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు మాత్రం 14.5 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిందని వారు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు, రైల్వే రంగం, బిఎస్ఎన్ఎల్ వివిధ ప్రభుత్వ



రంగ సంస్థలన్నీ ప్రైవేటు పరం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు లేకుండా చేస్తున్నారని ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ పద్ధతిని కొనసాగిస్తున్నారని వారు అన్నారు, ప్రభుత్వ రంగా సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేస్తే ఎక్కడ నుండి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు చూపిస్తారని వారు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో నాయకులు దేవేందర్ ,చరణ్ ,శివ ,కిషోర్ విశాంత్, కిషోర్, రవి, రాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## నవోదయ కు ఎంపికైన విద్యార్థి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతిలో విద్యార్థి ఎంపికయ్యారు ఈ మేరకు చొప్పదండి పట్టణం లోని ప్రతిభ రమేష్ కోచింగ్ సెంటర్లు శిక్షణ పొందిన విద్యార్థి జాతర గుండా కౌశిక్ ఎంపికయ్యారు ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు విద్యార్థిని అభినందించారు అలాగే శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు రమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు

## పురపాలక సంఘంలో స్వచ్ఛత హి సేవ

చొప్పదండి ప్రభాతవార్త,



పట్టణంలోని పురపాలక సంఘంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు సందర్భంగా పరిశుభ్రత ఆరోగ్యము పారిశుద్ధం తదితరు అంశాలపై అవగాహన కల్పించి పారిశుద్ధ కార్మికులను ఘనంగా సన్మానించారు సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన యూనిసెఫ్ జిల్లా సమన్వయ కర్త కిషన్ స్వామి మాట్లాడుతూ పరిశుద్ధ కార్మికుల సేవలను కొనియాడారు వారి సేవలకు వెలకట్టలేమని అన్నారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం మేనేజర్ ప్రశాంత్ కుమార్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ జూనియర్ సహాయకులు ఎం అంజయ్య ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివాని వార్డు ఆఫీసర్లు వైద్య సిబ్బంది డాక్టర్ సురేందర్ సి హెచ్ ఓ వెంకటస్వామి సూపర్వైజర్లు శ్రీదేవి జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## మల్యాల ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ పండుగ అయిన బతుకమ్మ వేడుకలను శుక్రవారం మల్యాల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళ వైద్య సిబ్బంది ఘనంగా నిర్వహించారు, వైద్యాధికారి మోనిక ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల సందర్భంగా ఆరోగ్య కేంద్రం పరిధిలోని మహిళా సిబ్బంది సాంప్రదాయ దుస్తులతో పూలతో అలంకరించిన బతుకమ్మలను సమర్పించే పాటలు పాడుతూ ఆనందంగా వేడుకలు నిర్వహించారు, బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు ఆరోగ్యానికి ప్రకృతి ప్రేమకు ప్రతీక అని ఈ సందర్భంగా వైద్యాధికారి పేర్కొన్నారు,



## గుమ్లాపూర్ లో కుంకుమ పూజ

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలోని దేవి మండపంలో కుంకుమ పూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ మేరకు అర్చకులు బైరి శ్రీకర్ పూజా కార్యక్రమాలను నిర్వహించారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయినారు అనంతరం భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో రామాలయ అర్చకులు కురుమాచలం రత్నాకర్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

## జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు తెలంగాణ సాంప్రదాయ బద్ధంగా పలు రకాల పువ్వులతో బతుకమ్మను పేర్చి విద్యార్థులు ఉపన్యాసకులు బతుకమ్మ ఆటపాటలతో సంస్కృతిని చాటి చెప్పారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ శరత్ చంద్ర ప్రకాష్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కే సబితా రాణి కె శ్రీధర్ టి భరణి డి అనిత ఐలయ్య మనోహర స్వామి రాజేందర్ రాజమోళి రాజేందర్ హారిక పద్మ రాజేశ్వరి నవీన్ కుమార్ పలువురు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు ఈ బతుకమ్మ వేడుకలను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు

## జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వ హించారు దేవి శ వ నవ రాత్రులలో భాగంగా శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మి ్మ రూపంలో దర్శనం ఇవ్వడంతో ఆలయంలో మహిళలతో ప్రత్యేక పూజలను నిర్వహించి కుంకుమ పూజలు నిర్వహించారు ఆలయ ప్రధానా ర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు పూజా కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు

## మల్యాల లో చాకలి ఐలమ్మ జయంతి

మల్యాల, ప్రభాతవార్త



తెలంగాణ తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పి మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత వనిత చాకలి ఐలమ్మ 130 జయంతిని మల్యాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా బ్లాక్ ఏరియా వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసిన ఘన నివాళు లర్పించారు, కార్యక్రమంలో మల్యాల సిఐ నీలం రవి, నాయకులు మిట్టపల్లి సుదర్శన్ ,దారం ఆదిరెడ్డి ,బత్తిని శ్రీనివాస్, ముత్యాల రామలింగారెడ్డి ,సంత ప్రకాష్ రెడ్డి, జంగలి హనుమంతు, తో పాటు రజక సంఘం నాయకులు పాల్గొన్నారు,

## స్థానిక సంస్థల ఎన్నికలపై అధికారులకు శిక్షణ

మల్యాల, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 లో భాగంగా సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ల ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు చేస్తున్న ఏర్పాట్లలో భాగంగా, శుక్రవారం మల్యాల మండల కేంద్రంలో మల్యాల, కొడిమ్యాల, పెగడపల్లి, గొల్లపల్లి మండలాల అధికారులు, ఉద్యోగులకుశిక్షణా కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయా మండలాలకు చెందిన ప్రిసైడింగ్ అధికారులు మరియు సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి విధులు, బాధ్యతలు, నిబంధనలు,పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించబడింది.ఈ శిక్షణా సదస్సులో జెడ్పి సీఈఓ గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో నిర్దుష్టంగా, న్యాయంగా, పారదర్శకంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఎన్నికల నియమావళి, ఓటింగ్ యంత్రాల వాడకం, పోలింగ్ డే రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన దిశానిర్దేశం అందించారు.కార్యక్రమం లో మల్యాల ఎంపీడీవో స్వాతి పంచాయతీ అధికారి ప్రవీణ్ తోపాటు నాలుగు మండలాధికారులు పాల్గొన్నారు

## పురపాలక సంఘంలో ఉచిత వైద్య శిబిరం

చొప్పదండి ప్రభాతవార్త,




పట్టణంలోని పురపాలక సంఘంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ పరిశుద్య కార్మికులకు అన్ని రకాల వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని పలువురు వైద్యులు అని ఆడారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు వైద్యులు డాక్టర్ సురేందర్ సి హెచ్ ఓ ఎం వెంకటస్వామి సూపర్వైజర్లు శ్రీదేవి జాకీర్ హుస్సేన్ ఏఎన్ఎం నల్లల పుష్పలతపలువురు ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది పురపాలక సిబ్బంది పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి





### -రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రభాతవార్త కొనరావుపేట:

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ ఆత్మగౌరవాన్ని,ధిక్కార స్వభావాన్ని చాటి చెప్పాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. కొనరావుపేట మండల కేంద్రంలో మండల రజక సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఐలమ్మ 130 వ జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు..100 ఏళ్ల క్రితం సబ్బండ వర్గాల కోసం అనేక పోరాటాలు చేసిందని,జమీందారులకు పెత్తందార వ్యవస్థకు వ్యతిరేకంగా వారు చేసిన పోరాటమే నేడు చరిత్ర పుటల్లో వారి పేరు స్థిరస్థాయిగా నిలిచేలా చేసిందన్నారు. గత ప్రభుత్వం పోరాట యోధులను ఎక్కడ కూడా గుర్తించలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వారి పోరాటం బావి తరలకు తెలిసేలా కోటి మహిళ విద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం జరిగిందని తెలిపారు.బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం వెనుకబడిన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లవేళలా ఉంటుందని,తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేయాలనీ రాహులు గాంధీ ఆలోచనను ప్రజా ప్రభుత్వం అమలు చేసిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని నాడు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య. సింగల్ విండో చైర్మన్ బండ నరసయ్య కిసాన్ సర్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా రజక సంఘం అధ్యక్షులు జింక కర్ణాకర్ మండల అధ్యక్షుడు చంద్రయ్య నాయకులు జింక వెంకటి సింగల్ విండో డైరెక్టర్ ,రమేష్ రెడ్డి చేపూరి గంగాధర్ మార్కెట్ డైరెక్టర్లు లింబయ్య, ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ నిమజ్జనం ఏర్పాట్లలో ప్రభుత్వం విఫలం

### – మూలవాగు ప్రాంతాన్ని పరిశీలించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి

వేములవాడ, ప్రభాతవార్త:



బతుకమ్మ నిమజ్జనం ఏర్పాట్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి అన్నారు. శుక్రవారం మూలవాగు ప్రాంతాన్ని బిఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సెలర్లతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేసామని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగకు ఇందిరమ్మ చీరలు ఇస్తామని మహిళలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మూలవాగు ప్రాంతంలో నిమజ్జన ఏర్పాట్లు అసంపూర్తిగా ఉన్నాయని మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో బతుకమ్మ ఏర్పాట్లలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డులలో విద్యుత్ దీపాలతోపాటు గుంతలను పూడ్చివేశామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మున్సిపల్ మాజీ కౌన్సెలర్లు మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి చందు, నరాల శేఖర్, గోలి మహేష్, నాయకులు నీలం శేఖర్, కొండ కనుకయ్య, ముద్ర కోల వెంకన్న, వెంగళ శ్రీకాంత్ గౌడ్, నీరటి మల్లేశం, గుడిసె సదాననందం, అంజద్ పాషా, పైడి శ్రీనివాస్, చేపూరి రవి, సందీప్, ప్రేమ్ చారి తదితరులున్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని తెలంగాణ చౌక్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడుతూ ఆమె పోరాట పటిమను స్మరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగర వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్తాది కృష్ణ, ఖమ్మం గణేష్, నాయకులు పుల్కం రాజు, అబ్దుల్ రజాక్, మైలారం రాము, మర్రిపల్లి రాజు, కొక్కుల రాజు, రాజేశం, నరేష్ తదితరులున్నారు.

## రాజన్న ఆలయంలో శాస్త్రీయ సంగీత కచేరి

వేములవాడ, ప్రభాతవార్త:



దేవీ నవరాత్రుత్సవాల్లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శాస్త్రీయ సంగీత కచేరిని ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ మండపం వద్ద ఈ కచేరి చేపట్టారు. కర్ణాటక సంగీత యువ గాయకుడు రఘురామ్ మణికందన్ ప్రదర్శన ఇచ్చారు. ఆయనకు మృదంగంపై వి.వెంకటేష్, వయోలిన్‌పై పి.కౌండిన్య సంగీత సహకారం అందించారు. సంగీత కచేరి అనంతరం స్వామివారి దర్శనాన్ని పొందారు. ఆలయ ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్ వారికి శేషవస్త్రం కప్పి సత్కరించి, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

## బతుకమ్మ సంబరాలో గ్రోమోర్ సేవలు

ప్రభాతవార్త కొనరావుపేట:

కొనరావుపేట మండల కేంద్రంలో మన గ్రోమోర్ సెంటర్ వారి ఆధ్వర్యంలో మహిళల పండుగ బతుకమ్మ పండుగ సంబరాల్లో భాగంగా శుక్రవారం గ్రోమోర్ ఆధ్వర్యంలో మహిళలకు కోలాలు పంపిణీ పంపిణీ చేశారు ఈ సందర్భంగా బతుకమ్మ యొక్క విశిష్టతను తెలియజేసి రైతులకు అందించే సేవల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో గ్రోమోర్ మేనేజర్ వట్టిమల్ల శంకర్ అకౌంటెంట్ నేరెళ్ల అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ మహిళలు, రైతులు, తదితరులుపాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## దుర్గామాత వద్ద కుంకుమ పూజలు భక్తుల ప్రత్యేక పూజలు

చందుర్తి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత కు శుక్రవారం మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు, దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గా మాత శుక్రవారం మహాలక్షి ్మ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఐదవ రోజు దుర్గామాతకు భక్తుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. బండపల్లి గ్రామ గ్రామానికి చెందిన గడ్డం రాంరెడ్డి రేణుక దంపతులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు, దుర్గ భవాని భక్తులు మ్యాకల రాజు, నాగరాజు, మధుసూదన్ రెడ్డి, తాళ్లపల్లి కాశీనాథం, పందిరి శ్రీనివాస్, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి లు భక్తులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## ఎన్నికలపై పోలింగ్ అధికారులకు శిక్షణ




ప్రభాతవార్త కొనరావుపేట:

మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సార్వత్రిక ఎన్నికల పై అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ శిబిరాన్ని శుక్రవారం రైతు వేదికలో ఎంపీడీవో శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో పాటించవలసిన అంశాలు అధికారులపై బూత్ అధికారులకు అవగాహన కల్పించారు.ఈ సదస్సులో తహసిల్దార్ వరలక్షి ్మ ఎన్నికల బూత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ జయంతి

వేములవాడ, ప్రభాతవార్త:

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ జయంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేములవాడలో శుక్రవారం ఘనంగా ననిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి, దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగర వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్తాది కృష్ణ, ఖమ్మం గణేష్, నాయకులు పుల్కం రాజు, అబ్దుల్ రజాక్, అక్కనపల్లి నరేష్, కొక్కుల రాజు, సాయిని అంజయ్య, మరిపల్లి రాజు



# తెలంగాణ సంస్కృతికి మారుపేరు బతుకమ్మ

బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:



తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయానికి దర్పణంగా బతుకమ్మ నిలుస్తుంది అని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గురువారం రాత్రి మంథని పట్టణం లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అందరికీ మంచి చేస్తుందని ఈ ఉత్సవాల్లో మహిళలు చిన్నారులు ఆనందోత్సవాలతో పాల్గొంటారని సద్దుల బతుకమ్మను తెలంగాణ మహిళలు మరింత సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు. సద్దుల బతుకమ్మ ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను జిల్లాల వారీగా కేటాయించడం జరిగిందన్నారు. సద్దుల బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో పంచాయితీ, మున్సిపల్ అధికారులు మహిళలకు కావలసిన ఏర్పాట్లు చేస్తారన్నారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు ను శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మూల సరోజన, రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షులు ఎంఎస్ రెడ్డి, ఉపాధ్యక్షులు కేకే రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం

సిసి రోడ్డు పనులను ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం అన్నారు. ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణం పనులకు శుక్రవారం ఆయన భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో రోడ్ల నిర్మాణంకు నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లుగా పరిగెడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, గ్రామ శాఖ అధ్యక్షుడు పెగడ కుమార్, సీనియర్ నాయకులు చిందం సదానందం, బుర్ర రవీందర్, సింగన వేన సమ్మయ్య, కలవేన లింగయ్య, గూట్ల శంకర్, సాగర్ల మల్లేష్, బల్ల సమ్మయ్య, ఎస్సీ సెల్ కల్లెపల్లి భాస్కర్, పెరిక దేవేందర్, రామగళ్ళ కొమురయ్య, పత్యం అర్జున్, కల్లెపల్లి మధుకర్, కలవేన పవన్, ఇనుముల ఒదెలు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్ టీచర్ సమావేశం

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్ టీచర్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టీచర్స్, పేరెంట్స్ పరస్పరం సలహాలను, సూచనలను ఇచ్చుకున్నారు. అనంతరం కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జీఎల్ఎన్ రావు తల్లిదండ్రులు వారి పిల్లలు చెడు మార్గంలో వెళ్లకుండా వారిపై దృష్టి సారించాలని, అవసరాన్ని మించి సెల్‌ఫోన్, సోషల్ మీడియాలో వినియోగించకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో అధ్యాపకులు జె.రాజేశం, డాక్టర్ ఎం.శివదాస్, ఎన్.పూర్ణచందర్, ఎం.వెంకట క్రిష్ణారెడ్డి, ఎన్.లింగమూర్తి, కె.రుక్కు, ఎన్.జెరూష, ఇ.శ్రీనివాస్, పి.జయ, ఐ.బన్నీ, డాక్టర్ జి.చంద్రమౌళి, పి.సంపత్, డి.అశోక్, బి.రాజనర్సు, విద్యార్థుల తల్లిదండ్రులున్నారు.

## ఘనంగా పేరెంట్స్ టీచర్ సమావేశం

మంథని రూరల్ ప్రభాతవార్త:

ఇంటర్ బోర్డ్ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు మంథనిలోని ప్రభుత్వ జూనియర్ బాలికల, బాలుర కళాశాలల్లో పేరెంట్స్ టీచర్ సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాలలో విద్యార్థులు సాధించిన ప్రగతి నివేదికను తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ కళాశాలలో ముఖ గుర్తింపు ఆధారంగా హాజరు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థి కళాశాలకు వచ్చే విషయం తల్లిదండ్రుల సెల్ ఫోన్లకు మెసేజ్ రూపంలో సమాచారం వస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను రెగ్యులర్ గా కళాశాలకు పంపిస్తే అత్యుత్తమ ఫలితాలు సాధించే అవకాశము ఉందన్నారు. టీనేజ్ లో పిల్లలు సెల్ ఫోన్లు వినియోగించే విధానం గమనిస్తూ ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలు చదువు గురించి సంబంధిత అధ్యాపకులతో ఎప్పటికప్పుడు చర్చించాలన్నారు. ఈ సమావేశం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేపట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాళ్ళు సయ్యద్ సలీం,కోట ఉషా, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సహకార సంఘాలతో వ్యాపార వైవిధ్యం సాధ్యం

సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని రూరల్ ప్రభాతవార్త:

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారానే వ్యాపార వైవిధ్యం సాధ్యమవుతుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంథని సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన 87వ సర్వసభ్య సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, సహకార సంఘాలు ఆకాశమే హద్దుగా ఏ వ్యాపారమైనా చేయవచ్చని అన్నారు. ఇందులో భాగంగానే ఐటి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ గుంజపడుగు గ్రామ శివారులో 4 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించారని అన్నారు. రూ.3.50కోట్లతో ఏర్పాటు చేసే సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా సంఘానికి సంవత్సరానికి సుమారు 50లక్షల ఆదాయం సమకూరుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల పదవి కాలాన్ని రెండు మార్లు పెంచి తమపై ఎంతో బాధ్యతను పెంచిందని అన్నారు. అలాగే గతం లో ఎప్పుడు కూడా సంఘ సభ్యులకు డివిడెండ్ ఇవ్వలేదని, సంఘ చరిత్రలోనే తమ పాలకవర్గం మొట్టమొదటి సారి డివిడెండ్ ప్రకటించిందని అన్నారు. సహకార సంఘం పురోభివృద్ధికి తాము, తమ పాలకవర్గం అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. కరోనా లాంటి విపత్తు కాలం లో కూడా సహకార సంఘ ద్వారా రైతులకు ఏ ఇబ్బంది లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. సహకార సంఘం లో నూతన ఒరవడి సృష్టిస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. సంఘం ద్వారా నాగారం శివారు లో రైస్ మిల్ ఏర్పాటుకు అన్ని అనుమతులు లభించాయని, రహదారి సమస్య పరిష్కారం కాగానే మిల్లు నిర్మాణ పనులు చేపడుతామని అన్నారు. మొట్టమొదటి సారిగా సంఘానికి విచ్చేసిన ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, డైరెక్టర్ మేదరవేన ఒదెలు ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, నాయకులు మూల పురుషోత్తం రెడ్డి తో పాటు డైరెక్టర్లు పాల్గొన్నారు.



మంథని వార్త

## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:



ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలో పలు దేవాలయాలను సందర్శించారు మొదటగా మహాలక్ష్మీ దేవాలయంలో మహాలక్ష్మి అమ్మవారిని, లలిత దేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారామ సేవాసదనలో సాయిబాబా దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా,సుఖశాంతులతో జీవించాలని ఆయన అన్నారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం నా ధర్మం" అని పేర్కొన్నారు. సందర్భంగా దేవాలయ అర్చకులు మంత్రి శ్రీధర్ బాబు ను శాలువాతో సన్మానం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

మంథని ప్రభాతవార్త:



చాకలి ఐలమ్మ 130వ జయంతిని శుక్రవారం మంథని పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మంథనిలో టిఆర్ఎస్ నాయకులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్, పిఏసిఎస్ డైరెక్టర్లు రాజు గౌడ్, ఆకుల రాజబాబు,సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కనవేని శ్రీనివాస్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కాయిత సమ్మయ్య, నాయకులు మంతెన లక్ష్మీ కాంత్,బొడ్డు మహేందర్,పుప్పాల తిరుపతి, యాకుబ్,జక్కు శ్రవణ్, పిల్లి సత్య నారాయణ,బండారి శ్రీకాంత్, పోలు కనకరాజు, మాచిడి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మణిద్వీప వర్ణన పూజలు

మంథని ప్రభాతవార్త:

మంథని పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మణిద్వీప వర్ణన పూజా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 175 మంది మహిళలు తొమ్మిది రకాల ఐటమ్స్ 33 చిట్టి గాజులు 33 గవ్వలు 33 గోముఖ చక్రాలు 33 ముత్యాలు 33 పగడాలు 33 తామర గింజలు 33 శంఖులు 33 గురిజాలు 33 నల్లపూసలు ఇవి పూజా సామాగ్రి తో మణిద్వీప వర్ణన పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్మాస్ ప్రభాకర్,పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు ఎల్లంకి వంశీధర్ మహిళ అధ్యక్షురాలు రాచర్ల తిరుమల,ఆలయ కమిటీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు ఒల్లాల సత్యనారాయణ, రేపాల ఉమాదేవి,పెద్దపెల్లి జిల్లా మహిళ కోశాధికారి రావికంటి రేణుక, మహిళా సంఘం కార్యదర్శి రావికంటి స్వరూప, కోశాధికారి ఎల్లంకి రాధిక రావికంటి మనోహర్ ఒల్లాల నాగరాజు, రాచర్ల నాగ భూషణ్ తో పాటు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణంపై ఆశలు

–సామాజిక సేవకురాలు బెత్తపు శ్రీజ, లక్ష్మీరాజం వినతి పత్రంతో కదలిక

ఎండపల్లి , ప్రభాతవార్త:



మండలంలోని గుల్లకోట గ్రామంలో శిథిలావస్థలో ఉన్న గ్రామపంచాయతీ భవనం ఏప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి, ప్రస్తుత భవన పరిస్థితిని నూతనంగా మంజూరై నిర్మాణ దశలో గత ప్రభుత్వ నిధుల లేమి తో అర్ధంతరంగా ఆగిపోయిన నూతన భవన నిర్మాణాన్ని త్వరితగతిన నిర్మించి గ్రామస్తులకు అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో గుల్లకోట గ్రామానికి చెందిన ,సామాజిక సేవకురాలు బెత్తపు శ్రీజ లక్ష్మీరాజం ఎండపల్లి మండల ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందించారు,అలాగే పిసిసి కార్యవర్గ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు తాటి పర్తి శైలేందర్ రెడ్డి ,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లగా గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణాన్ని పునః ప్రారంభించి పూర్తి చేయాలనే ఉద్దేశంతో,మంత్రి ఆదేశాలతో శుక్రవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ నూతన భవన నిర్మాణం విషయాన్ని మంత్రి దృష్టి కి తీసుకువెళ్లి,పూర్తి చేసే విధంగా అలాగే మాల సంఘ,యాదవ ముదిరాజ్ సంఘాల భవన నిర్మాణాలను కూడా నిధులు కేటాయించేలా పూర్తి చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

ధర్మపురి వార్త



## విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలి

ధర్మపురి, ప్రభాతవార్త:



విద్యార్థులు.చదువుతోపాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని, అందుకోసం తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతంతో పాటు వారి యొక్క ప్రగతిని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ప్రతిరోజు కళాశాలకు హాజరయ్యేలా శ్రద్ధ వహించాలని సూచించారు. కళాశాల నుండి ఇంటికి తిరిగి వచ్చిన విద్యార్థులను ఇంటి వద్ద సైతం చదువుకునేలా చూడాలని, అందుకోసం తల్లిదండ్రులు వారి కోసం కొంత సమయం కేటాయించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట యోధురాలు

రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త:



చాకలి ఐలమ్మ ఒక పోరాట యోధురాలని,ఆమె చేసిన త్యాగం చిరస్మరణీయమని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి లక్ష్మణ్ కుమార్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో ఆమె కీలక పాత్ర పోషించారని, ప్రతి ఒక్కరూ ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఐలమ్మ ఆశయాల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్

పెగడపల్లి, ప్రభాతవార్త:



అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ధర్మపురి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పద్మశాలి సంఘం నాయకులకు సంఘ భవన నిర్మాణానికి రూ. 5 లక్షల ప్రొసీడింగ్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని,పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలనే ప్రభుత్వ ఆకాంక్షా అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పెగడపల్లి మండల పద్మశాలి సన్ఘఘ అధ్యక్షులు గాజుల గంగామల్లేశం, కార్యదర్శి భోగ గంగాధర్ , క్యాషియర్ భోగ గోపి, యూత్ అధ్యక్షులు సాంబారు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల ఐలమ్మ విగ్రహావిష్కరణ

మండల వ్యాప్తంగా ఘనంగా జయంతి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



చిట్యాల(చాకలి)ఐలమ్మ జయంతి వేడుకలను గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు,వెంగళాపూర్, రంగదాముని పల్లిలో రజక సంఘాల ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండలంలోని రంగధామునిపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహాన్ని రజక సంఘం నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ నేటి తరానికి చాకలి ఐలమ్మ జీవితం ఒక మార్గదర్శకమని సాయుధ పోరాటంతో పెత్తందారు అణచివేతను వ్యతిరేకిస్తూ సమానత్వం కోసం పోరాడిన మహా గొప్ప మహనీయురాలని సమాజానికి ఆమె సేవలను ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. రంగధామునిపల్లిలో విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలకు రజక సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాలలో గొల్లపల్లి, రంగదామునిపల్లి, వెంగళాపూర్,రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం,రాగల రాములు, వనపర్తి రాజేందర్, గొల్లపల్లి రజక సంఘం ఉపాధ్యక్షులు శాతల్ల తిరుపతి,మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్,వెంగలాపూర్ మాజీ సర్పంచ్ భలభక్తుల కిషన్,మాజీ ఉప సర్పంచ్ ఎడమల మల్లారెడ్డి,కట్కూరి మల్లేష్,రజక సంఘం సభ్యులు రఘుపతి, తిరుపతి,వెంకటేష్,రవి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పిసిసి నాయకులు శైలేందర్ రెడ్డి

ఎండపల్లి ప్రభాతవార్త:

ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన పొన్నం రవి గౌడ్



ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందగా విషయం తెలుసుకున్న పిసిసి కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్రెడ్డి శుక్రవారం రోజున వారి నివాసానికి వెళ్లి, పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు బిసగోని సత్యం, భూసారపు భూమయ్య మహేష్ ,లక్ష్మణ్ ,వెంకటస్వామి,సంతోష్ ,శంకర్, భీమరాజ్ సురేష్,స్వామి,బాబర్,అంజి, అప్రోచ్,రాజు,మల్లయ్య, రాకేష్, శ్రీనివాస్, గుండ మహేష్, తిరుపతి ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

ఎండపల్లి ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, మండలంలోని గుల్లకోట గ్రామంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు రజక సంఘం ,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పోరాట స్ఫూర్తిప్రదాత చాకలి ఐలమ్మ .ఆమె పోరాట స్ఫూర్తితోనే మలిదశ ఉద్యమం జరిగిందని , తెలంగాణలో రాచరిక వ్యవస్థ చేసిన అరాచకంపై పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని ఆమె త్యాగాల్ని కొనియాడారు, ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు, మొండయ్య,పెద్దయ్య ,గంగయ్య నాగరాజు సత్తయ్య , సంతోష్, లస్మయ్య ,బక్కవ్వ,, కుల సంఘ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు

## కోసునూరు పల్లెలో ఉచిత వైద్య శిబిరం

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి మండలం, కోసునూరు పల్లె గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎన్నం మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి వైద్య శిబిరంలో కరీంనగర్ కు చెందిన సన్ రైస్ ఆసుపత్రి వైద్యులు సుమారు 200 మందికి పైగా రోగులను పరీక్షించి, మందులను పంపిణీ చేశారు. తాము కోరగానే వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు సన్ రైస్ ఆస్పత్రి నిర్వాహకులను మధుకర్ రెడ్డితో పాటు స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**◆జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:





రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రిసైడింగ్ అధికారులు,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు శిక్షనిబంధనలు పాటిస్తూ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. పట్టణంలోని విధిత్ రెడ్డి గార్డెన్లో డివిజన్ పరిధిలో జడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈశిక్షణ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని,అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు,సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.ఎన్నికల నిర్వహణలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బంది కలగకుండాపోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు,బ్యాలెట్ బాక్సు లు,తాగునీరు, మరుగుదొడ్లు,వీల్ చైర్లు తదితర సౌకర్యాలతో పాటు,ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజా గౌడ్ మాటా ్లడుతూ...ఎన్నికల అధికారులు హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పని సరిగా పాటించాలని, సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు.చెక్ లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి సుదర్శన్,మెటుపల్లి,మల్లాపూర్,ఇబ్రహీంపట్నం ఎంపీడీఓలు మహేశ్వర్ రెడ్డి,శశికుమార్,సలీం,ఎంఈఓ మేకల చంద్రశేఖర్,మాస్టర్ ట్రైనర్లు,తదితరులు పాల్గొన్నారు.

# నేడే సద్దుల బతుకమ్మ వేడుకలు

**◆తీరొక్క పూలతో మహిళల ఆట పాట...**

**◆30లక్షలతో ఏర్పాట్లు పూర్తి**

వేములవాడ, ప్రభాతవార్త:





వేములవాడ పట్టణంలో నేడు సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. బతుకమ్మ పండగకు 30లక్షల రూపాయల ప్రత్యేక నిధులతో భారీ ఏర్పాట్లు చేశారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఆడుకునేందుకు బతుకమ్మ తెప్ప వద్ద వాగును చదును చేయించారు. భారీ విద్యుత్ దీపాలను అమర్చారు. బతుకమ్మ తెప్పకు రంగులు అద్దారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో గుంతలను మొరంతో పూడ్చి వేశారు. వాగులో బతుకమ్మ తెప్ప వద్ద మహిళలు బతుకమ్మ నిమజ్జనం చేసుకునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేశారు. బతుకమ్మ పండగ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పనులను పర్యవేక్షించారు. మహిళలు ఎంతో ఇష్టంతో జరుపుకునే బతుకమ్మ పండుగకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**◆వేములవాడలో బతుకమ్మ పండుగకు ప్రత్యేకత...**

బొడ్డెమ్మ పండుగ ఏడు రోజుల అనంతరం పెత్రమాసతో ఆరంభమై సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. ఏడు రోజుల కార్యక్రమాలు ఒక్కో రోజు ఒక్కో ప్రత్యేకతను సంతరించుకుంటాయి. తెలంగాణ రాష్ట్రమంతటా తొమ్మిది రోజులకు సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. వేములవాడలో ఏడు రోజులకే బతుకమ్మ పండుగ జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ. ఏడు రోజుల బతుకమ్మ పండుగలో మొదటి ఆరు రోజులు ఇంటి దగ్గరే బతుకమ్మ ఆడి వేములవాడ రాజన్న ఆలయ ధర్మగుండంలో నిమజ్జనం చేస్తారు. ఏడవ రోజు సద్దుల బతుకమ్మను వేములవాడ మూలవాగులో నిమజ్జనం చేస్తారు.

**◆ఆత్మీయ అనుబంధాలు చాటే బతుకమ్మ పండుగ...**

ఆత్మీయత, అనుబంధాలను చాటి చెప్పే బతుకమ్మ పండుగకు కుల-వర్గ ప్రాంతీయ తత్వాలకు అతీతంగా పిల్లలు, పెద్దలు కలిసి చేసుకునే విశిష్టత బతుకమ్మ పండుగకు లభిస్తుంది. పసుపు కుంకుమలను పడతులు పది కాలాల పాటు పచ్చగా ఉండాలని కోరుతూ గౌరీదేవికి పూజలు చేస్తారు. సంప్రదాయ బద్ధంగా ఆనందోత్సవాల మధ్య ఏడు రోజుల పాటు ఎంతో కళాత్మకంగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగను వివిధ రకాలుగా చేసుకునే ప్రాధాన్యత బతుకమ్మ పండుగకు ఉంది.

**◆బతుకమ్మ నిమజ్జనానికి పోలీసుల బందోబస్తు...**

శనివారం జరిగే సద్దుల బతుకమ్మ నిమజ్జనానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, దొంగతనాలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రధాన రహదారుల గుండా బతుకమ్మ వేడుకలు జరిగే ప్రాంతంలో పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. బతుకమ్మలకు స్వాగతం పలికే పాటలు, మైకులు, డీజేలను ఏర్పాటు చేయనున్నారు.

# విజిబుల్ పోలీసింగ్‌లో మహిళా పోలీస్ భాగస్వామ్యం

**◆నారిశక్తి ఇన్ కమిషనరేట్ కార్యక్రమంలో సిపి**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:





కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మహిళా పోలీసు సిబ్బంది మరియు అధికారుల ఆత్మస్థైర్యాన్ని, వృత్తి నైపుణ్యాన్ని మరింత పెంపొందించేందుకు సిపి గౌష్ ఆలం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా మహిళా పోలీస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఖిసేఫ్ హాండ్స్ విత్ తెలంగాణ పోలీస్ నారి శక్తి ఇన్ కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ఖి అనే ముఖ్య ఉద్దేశ్యంతో కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపి గౌష్ ఆలం మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించిన మూడు రోజుల మహిళా నారీ శక్తి కార్యక్రమ సారాంశాన్ని జిల్లాలు, కమిషనరేట్లలో కూడా అమలు చేసేందుకు ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. "పోలీసు శాఖలో 33 శాతం మహిళా నియామకాలు జరుగుతుండడం వలన, బాధిత మహిళలకు మహిళా పోలీసులు అందుబాటులో ఉండటం ద్వారా వారికి మరింత ఆత్మస్థైర్యం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో మహిళా పోలీసుల భాగస్వామ్యాన్ని పెంపొందించడమేనని సీపీ తెలిపారు. దినిలో భాగంగా మహిళా పోలీసులను బీట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ధర్నాలు, రాస్తా రోకోలు వంటి శాంతి భద్రతల విధులతో పాటు, డయల్ 100 కాల్స్ అటెండ్ చేయడంలో మరింత క్రియాశీలంగా భాగస్వామ్యం చేస్తామన్నారు. అలాగే, మహిళా పోలీసులు నిత్యం వారి విధుల్లో ఎదురయ్యే సమస్యలు, సందేహాలను అనుభవజ్ఞులైన అధికారులచేత నివృత్తి చేసి వారి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.అనంతరం ఐ.ఎమ్.ఏ. కరీంనగర్ ప్రెసిడెంట్ డాక్టర్ నరేష్ బృందం ఆధ్వర్యంలో మహిళా పోలీసులకు అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సీపీఆర్ శిక్షణ అందించారు. క్షేత్ర స్థాయిలో ఉండే పోలీసులు ఫస్ట్ రెస్పాండర్లా ఉంటారు కాబట్టి, సీపీఆర్‌పై అవగాహన ఉండటం వలన అనేక ప్రాణాలను కాపాడవచ్చని సీపీ తెలిపారు.అంతేకాకుండా, ఈ కాన్ఫరెన్స్‌లో పోక్సో చట్టం, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు వంటి ముఖ్య అంశాలపై మహిళా పోలీసులకు విస్తృతమైన అవగాహన శిక్షణ కల్పించారు.ఈ కాన్ఫరెన్స్ మహిళా పోలీసుల వృత్తిపరమైన ఎదుగుదలకు, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఎంతగానో ఉపకరిస్తుందని పోలీస్ కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ (పరిపాలన), భీంరావు (ఏ.ఆర్.), ఏసీపీలు మాధవి, యాదగిరిస్వామి, శ్రీనివాస్ జి , వెంకట స్వామి, ఇన్స్పెక్టర్లు శ్రీలత , ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ స్వర్ణ జ్యోతి లతో పాటు రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్ , కిరణ్, మహిళా పోలీసు సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికలపై పోలింగ్ అధికారులకు శిక్షణ

ప్రభాతవార్త కొనరావుపేట:

మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సార్వత్రిక ఎన్నికల పై అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ శిబిరాన్ని శుక్రవారం రైతు వేదికలో ఎంపీడీవో శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో పాటించవలసిన అంశాలు అధికారులపై బూత్ అధికారులకు అవగాహన కల్పించారు ఈ సదస్సులో తహసీల్దార్ వరలక్ష్మి ఎన్నికల బూత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పువ్వులను పూజించడం తెలంగాణ గొప్ప సంస్కృతి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాల బతుకమ్మ వేడుకలు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆట పాటలు,కోలాటాల మధ్య బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ గారు హాజరై వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగ అని ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా, కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయి అని అన్నారు.ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము, కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం ఒక తెలంగాణ లో మాత్రమే ఉందన్నారు. మహిళా పోలీస్ సిబ్బంది అందరూ రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో వేడుకను జరిపారు. ప్రత్యేక బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి,శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి,ఏ. ఓ పద్మ,ఎస్.ఐ లు ,సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

## నేడు సింగరేణి ఆర్జీ 1లో బతుకమ్మ సంబురాలు

సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త:

నేడు సింగరేణి ఆర్జీ 1లో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణియులు, వారి కుటుంబ సభ్యులతో ఈ పండగను ఆనందోత్సహాలతో జరుపుకునే విధంగా ఫ్యామిలీ డే సద్దుల బతుకమ్మ సంబురాల కార్యక్రమాన్ని భారీ ఎత్తున స్థానిక ఆర్‌సిఓఎ క్లబ్‌లో నిర్వహించనున్నామని తెలిపారు. శనివారం సాయంత్రం 6గంటలకు బతుకమ్మ ఆట పాట కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అందంగా అలంకరించిన బతుకమ్మలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. బతుకమ్మ వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి



స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి

గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు అన్నయ్య గౌడ్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



వీరనారి చాకలి ఐల్లమ్మ ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతట అన్నయ్య గౌడ్ అన్నారు. ఐలమ్మ 130 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని రజక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టి చాకిరి విముక్తి కొరకు పోరాటం చేసిన గొప్ప యోధురాలని ప్రజల్ని చైతన్యవంతులను చేసి బడుగు బలహీన వర్గాల వెంట నిలబడి ఎన్నో పోరాటాలు చేసిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు ప్రతి ఒక్కరు సహకార ఐలమ్మను పూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ,గాజుల రాజమల్లు, బిరుదు కృష్ణ, కోడం అజయ్ ,నిట్టూరి శ్రీనివాస్, రాజేశం, తదితరులు పాల్గొన్నారు

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటాం

కాంగ్రెస్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొల్లి స్వామి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటామని కాంగ్రెస్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొల్లి స్వామి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్ర కార్యవర్గం, 33 జిల్లాల అధ్యక్షులు, నియోజక వర్గాల, మండల శాఖల అధ్యక్షులు పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లా నుంచి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొల్లి స్వామి, ఇరుగురాల మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ యొక్క లక్ష్యాలు, పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి ప్రజలకి అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం, నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం, రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవడం కోసం చర్చించడం జరిగిందన్నారు.

## సింగరేణి ఆర్జీ I ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో గోదావరిఖని తిలక్ నగర్ డౌన్‌లోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఎంఎస్ఎంఇ సౌజన్యంతో మహిళలకు, పురుషులకు శిక్షణా తరగతులు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. ముఖ్య అతిథులుగా ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ హాజరై శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, కంప్యూటర్ గ్రాఫిక్స్ డిజైనింగ్‌లో శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి ద్వారా నిరుద్యోగ యువతీ, యువతులకు ఎన్నో రకాల వృతి శిక్షణ తరగతులను అందిస్తున్నామని, తద్వారా అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లబిస్తుందని జీఎం తెలిపారు. ఇప్పుడున్న పోటీ ప్రపంపంచంలో ఈ కోర్సుల ద్వారా అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లబిస్తాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం జివిటిసి డినేల్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఎంఎస్ఎంఇ దశరథం, ఎన్ఓజి ఖాన్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణు, సీనియర్ పిఓలు శ్రావణ్ కుమార్, హన్మంత రావు, డివైఎస్ఇ వేణుగోపాల్, కృష్ణ మురళీ, కుమార స్వామి తదితరులున్నారు.

## మితిమీరిన డిజె శబ్దాల నివారణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణలో అతి పెద్ద పండుగ బతుకమ్మ వేడుకల్లో మితిమీరిన డిజె శబ్దాల నివారణకు చర్యలు తీసుకోవాలని శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షులు గోలివాడ చంద్రకళ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో డిసిపి అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని ఎసిపి మడత రమేష్‌లను కలిసి వినతి పత్రాలను సమర్పించారు. వేడుకలు ఉత్సాహంగా జరుపుకుంటున్న ఈ సమయంలో మితిమీరిన డిజె శబ్దాలు ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లాలో ఇటీవల బతుకమ్మ ఆడుతున్న ఇద్దరు మహిళలు మితిమీరిన డిజె సౌండ్ వలన గుండెపోటుతో మృతి చెందిన విషాద ఘటనను గుర్తుచేస్తూ, ఇలాంటి సంఘటనలు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో కూడా చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు కంది సుజాత , బిల్ల శ్రీదేవి, కే.రమాదేవి, కే.శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం సంజయ్ గాంధీ నగర్ వాటర్ ట్యాంక్ వద్ద పరిశుభ్రంచేశారు. ఈ సందర్భంగా నగర డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ విజన్‌తో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే సంస్కృతి, క్రమ శిక్షణ అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్, వార్డు అధికారి సాయి, ఎకో వారియర్స్ ప్రతినిధులు శివ కృష్ణ, కరుణాకర్, మహేందర్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టాఫీస్ సేవలను ఉపయోగించుకోవాలి

రామగుండం నగర ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడంలో పోస్ట్ ఆఫీస్ సేవలను ఉపయోగించుకోవాలని అదనపు కలెక్టర్, రామగుండం ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణ శ్రీ అన్నారు. లోక కళ్యాణ్ మేళాలో భాగంగా శుక్రవారం మెప్మా ఆధ్వర్యంలో వీధి వ్యాపారులకు డిజిటల్ లావా దేవీల నిమిత్తం పోస్ట్ ఆఫీస్ క్యూ ఆర్ కోడ్ స్కానర్‌లను ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ పోస్టాఫీస్ ఖాతా లావా దేవీలతో క్యాష్ బ్యాక్ ప్రయోజనాలను కూడా వీధి వ్యాపారులు పొందవచ్చని అన్నారు. పిఎం విశ్వ కర్మ, పిఎం స్వనిధి, పిఎం జెబివై తదితర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందడానికి పోస్ట్ ఆఫీస్ ఖాతా ఉపయోగపడుతుందని అన్నారు. పోస్టల్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ పోస్టాఫీస్ ఖాతాతో దేశంలోని ఏ పోస్ట్ ఆఫీస్‌కు వెళ్లయినా వేలిముద్ర ఆధారంగా డబ్బులు డ్రా చేసుకోవచ్చని అన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మోనిక, సిఓలు శ్వేత, ఊర్మిళ, శమంత, ప్రియ దర్శిని, పోస్టల్ అధికారి భావన, పలువురు వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు తమ సామాజిక బాధ్యతగా ముందుకొచ్చి, ఆర్థికంగా కష్టాల్లో ఉన్న నిరుపేద మహిళకు సాయం అందించారు. ఎన్టీపీసీలోని ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్న కాసుల కమల అనే నిరుపేద మహిళకు రూ.5,000 ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. కమల ఇటీవల తన భర్తను కోల్పోయిన నేపథ్యంలో, కుటుంబానికి ఆదరణ లేక ఇబ్బందికర పరిస్థితుల్లో ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సేవా సమితి సభ్యులు స్వయంగా హాస్పిటల్‌కు వెళ్లి ఆమె ఆరోగ్య స్థితిగతులపై సమాచారం తీసుకొని, మానసికంగా ధైర్యం చెప్పారు. సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ...“సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం మా ధర్మం.. భవిష్యత్తులో మరింత మంది అవసరమైనవారికి అండగా నిలబడతామని” తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో గోలివాడ చంద్రకళతోపాటు సభ్యులు కంది సుజాత, పిట్ట లలిత, కొండు రమాదేవి, కట్కూరి శాంతి తదితర సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబుకు మున్నూరు కాపు సంఘం నేతల సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం రావు, ఉపాధ్యక్షులు ఎల్.రాజయ్య శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. మంథని జనరల్ స్థానంలో మున్నూరు కాపులకు ఎంఎంసి చైర్మన్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పెద్దపల్లిలో మున్నూరు కాపు సంఘ భవనం, వసతి గృహానికి స్థలం కేటాయించాలని, గత ప్రభుత్వం ఇచ్చినట్టు తెలిపినా కార్యరూపం దాల్చలేదని మంత్రికి నాయకులు వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి కలెక్టర్‌కు ఫోన్ చేసి ప్రతి పాదనలు సిద్ధం చేసి సిసిఎల్ఎకు పంపించాలని ఆదేశించారని తెలిపారు. అవసరమైతే నిర్మాణాలకు నిధులు ఇప్పిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.




## కర్మయోగి అవార్డు అందుకున్న ఎన్‌వైపి అధ్యక్షుడు యాదవ రాజు

గోదావరిఖని, ప్రభాతవార్త:




ఎన్‌వైపి రాష్ట్ర అధ్యక్షుడు కన్నెవేణి యాదవ రాజు కర్మయోగి అవార్డు లభించింది. యాదవ రాజును గత 35 సంవత్సరాలుగా గ్రామ స్థాయి నుండి, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ సేవలను అందించినందుకు గాను, అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ నిఫా 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ ఉత్సవం కర్నాల్ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. హర్యానాలో జరిగిన మహా ఉత్సవంలో హర్యానా రాష్ట్ర ప్రభుత్వ స్పీకర్ హరివిందర్ కళ్యాణ్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు అందుకున్నారు. కర్మయోగి అవార్డు అందుకున్న ఆయనను పలువురు అభినందించారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**జూలపల్లి,ప్రభాతవార్త:**జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో శుక్రవారం రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130వ జయంతిని పురస్కరించుకొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసిన బిజెపి రాష్ట్ర నాయకులు కంకణాల జ్యోతిబసు మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్రంలో చాకలి ఐలమ్మ ఎంతోమంది మహిళలకు ధైర్య సాహసంగా నిలిచిన ఒక గొప్ప వీరవనిత భూమి కోసం భుక్తి కోసం వెట్టి సాకిరి విముక్తి కోసం పోరాడిన ఒక సింహం లాంటి ఐలమ్మను ఈ తెలంగాణ ఆడపడుచులు అందరూ ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో రాణించాలని కోరడం జరిగింది.ముఖ్యంగా దొరల కడీలను బద్దలు కొట్టి దొర గుండెల మీద కాలు వేసి కిందికి తొక్కిన చాకలి ఐలమ్మ ఎంతోమంది మహిళలను తాను తాను రక్షించుకునే విధంగా ధైర్యసహసాలను వారికి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ రజక సంఘం సోదరులు,బొజ్జ శ్రీనివాస్,మాజీ వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్, తోగరు శ్రీనివాస్,రజక సోదరులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఘన నివాళులు అర్పించడం జరిగింది.

## అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ

మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అణిచివేతకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ ఎంతగానో పోరాడిందని మాజీమంత్రి రాజేశం గౌడ్ పేర్కొన్నారు మాజీ మంత్రి జి రాజేశం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యం, నిరసనలకు ప్రతీకగా నిలిచిన చకలి ఐలమ్మ కి హృదయపూర్వక నివాళులు అర్పించారు. అణచివేతకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం న్యాయం, సమానత్వం, స్వాభిమానం కోసం తరతరాలను ప్రేరేపిస్తూ నిలిచిపోతోంది.

## ఆరోగ్య ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ సేవలో ప్రారంభం

మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**రోగులు ఆరోగ్యశ్రీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు. ఆరోగ్య హాస్పిటల్ జగిత్యాల లో ఉచిత ఆరోగ్య శ్రీ సేవల ను జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాలా జ్యోతి లక్ష్మణ్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు ఉపయోగపడే గుండె సంబంధిత వ్యాధులకు కిడ్నీ సంబంధిత వ్యాధులకు జగిత్యాల జిల్లా ప్రజలు కరీంనగర్ , హైదరాబాద్ దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుంది ఇకనుండి జగిత్యాల ఆరోగ్య హాస్పిటల్ లోఈ సేవలు ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు పేద ప్రజలకు సేవ చేయడానికి ఆరోగ్య శ్రీ సేవలు జగిత్యాల లో తీసుకొచ్చినందుకు హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు జిల్లా ప్రజలు ఈ వైద్య సేవలను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## అభివృద్ధిలో పెద్దపల్లిని నెంబర్ వన్‌గా నిలుపుతా

ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

రూ.1.03కోట్లతో ట్యాంక్ నిర్మాణం పనులకు శంకుస్థాపన

రూ.1.8కోట్లతో సెంట్రల్ లైటింగ్ సిస్టం ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అభివృద్ధిలో రాష్ట్రంలోనే పెద్దపల్లిని నెంబర్ వన్‌గా నిలుపుతానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లిలోని చందపల్లిలో అమృత్ 2.0 పథకం ద్వారా రూ.1 కోటి 3 లక్షల రూపాయల నిధులతో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అదేవిధంగా పెద్దపల్లి కోర్టు నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు రూ. 1 కోటి 80 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన సెంట్రల్ ౖలెటింగ్ సిస్టంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాల్లో ఇంటింటికి నల్లాల ద్వారా సురకత తాగునీటిని అందించడమే తన లక్ష్యమని అన్నారు. పట్టణాలు, గ్రామాల్లో ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరాకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు పోతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నానని అన్నారు. పెద్దపల్లి పట్టణ సుందరీకరణకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో మౌలిక వసతుల కల్పనలో పెద్ద ఎత్తున నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. పట్టణంలో రహదారుల విస్తరణ, సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణాలు, డివైడర్స్ నిర్మాణ పనులు పూర్తయితే పెద్దపల్లి పట్టణం నగరాన్ని తలపించేలా సుందరంగా మారుతుందని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పని చేసే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎంపిడిఓలు, ఎంపిఓలు, అధికారులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. అలాగే పెద్దపల్లి పట్టణం కంచర బావి వద్ద తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే విజయ రమణా రావు పూలమాల వేసి నివాళులర్పించారు.

## కనీస మద్దతు ధరపై పత్తి కొనుగోలు సిద్ధంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో వచ్చే పత్తి పంటను కనీసం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో పత్తి కొనుగోలు యాక్షన్ ప్లాన్‌ను అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. పత్తి రైతులు తమ పత్తిని తీసుకొని వచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకొవాలని, నాణ్యమైన పత్తి పంటను వెంటనే కనీస మద్దతు ధర పై కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పత్తి పంట కొనుగోలు నిమిత్తం జిన్నింగ్ మిల్లులో నీరు, టాయిలెట్ అవసరమైన పరికరాలు మొదలగు సౌకర్యాలు సమకూర్చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్తి పంట తేమ శాతంపై కర పత్రాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద అగ్ని ప్రమాద నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు, జిల్లా తూనికల కొలతల అధికారి, మార్కెట్ కార్యదర్శులు, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు ఓనర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## నైజాం సర్కార్ , రజాకార్ల ఆకృత్యాలను ఎదిరించిన వీర వనిత

నిరుపేదలకు అండగా నిలిచి పోరాటం నిరుపేద వర్గాలకు హక్కులు కల్పించాలని పోరాటం

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నైజాం సర్కార్ , రజాకారుల ఆకృత్యాలను ఎదిరించి నిరుపేదల హక్కుల కోసం పోరాడిన వీర వనిత సాకలి ఐలమ్మ అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని మంచినీటి బావి సమీపంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు ఎస్సి ఎస్టీ మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి లు నివాళులు అర్పించారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.ఆనాడు హైదరాబాద్ రాష్ట్రంలో నైజాం సర్కార్ రజాకర్ల నిరంకృషత్వాన్ని ఎదిరించి పోరాడినటువంటి వీర మహిళ చాకలి ఐలమ్మనాడు నైజాం ప్రభుత్వంలో రజాకర్ల దాడులు అరాచకాలు ఒకవైపు ఉంటే వారికి అండగా నిలిచే భూస్వామ్య వర్గాలు వారు కూడా సమాజంలోని నిరుపేద వర్గాలు దళితులు బలహీన వర్గాలు అల్ప సంఖ్య వర్గాలు అందరిపై దాడులు చేసే అటువంటివారుభూస్వాముల చేతిలో ఉండే అటువంటి వేలాది ఎకరాలు సాగు చేసేది నిరుపేద వర్గాలైనా ఆ భూమిపై ఆధిపత్యం భూస్వామ్య వర్గాలకు ఉండడంతోని చేసిన కష్టానికి కూలి కూడా గిట్టుబాటు అయ్యేది కాదుఅటువంటి పరిస్థితులలో చాకలి ఐలమ్మ నిరుపేద వర్గాల పక్షాన అండగా నిలిచి ఎవరైతే చేస్తారో హక్కులు కల్పింప చేయబడాలి అనే నినాదం తోని భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేపట్టినటువంటి వీర వనిత చాకలి ఐలమ్మ అని చెప్పక తప్పదుఅటువంటి రజకబిడ్డ చాకలి ఐలమ్మ నేడు మన మధ్యలో లేకున్నప్పటికీ పోరాట స్ఫూర్తి తెలంగాణకు ఆనాటి నుండే వచ్చిందిహిందూ సమాజంలో రజకుల పాత్ర గొప్పది ఏ శుభకార్యం అయిన రజక సోదరి సోదరుల పాత్ర ప్రాధాన్యం అయినది మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నివాళులు అర్పించడం అర్షిస్తున్న రజక సోదరుల అభ్యున్నతికి పాటుపడాలని ప్రభుత్వ పథకాల అమలులో రజక సోదరులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు...ప్రభుత్వం రాజకుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించడంతోపాటు రజకుల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రజక కుల సంఘ సభ్యులు కాంగ్రెస్ నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## ..వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం

జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో జిల్లా వెనకబడిన తరగతుల ఆవరణంలోఅభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలిపారు.సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సునీత, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం

జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో జిల్లా వెనకబడిన తరగతుల ఆవరణంలోఅభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలిపారు.సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సునీత, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు, పరామర్శ

ఎండపల్లి ప్రభాతవార్త:



ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన పొన్నం రవి గౌడ్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందగా విషయం తెలుసుకున్న వెంటనే బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు శుక్రవారం రోజున వారి నివాసానికి వెళ్లి,పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ క్రెడిట్ కార్డ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఈ మధ్య కాలంలో ఆన్లైన్ క్రెడిట్ కార్డ్ మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయి.గుర్తు తెలియని నంబర్ల నుండి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు లేదా లింకులను నమ్మి ఎవ్వరూ తమ క్రెడిట్ కార్డ్ వివరాలు, ఓటీపీలు, పిన్ నంబర్లు చెప్పకూడదని సూచించారు. ఆర్బిఎల్ ఆక్సిస్, హెచ్డిఎఫ్ తదితర ఆన్లైన్ క్రెడిట్ కార్డ్ మోసాలు ఎక్కువవుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.ప్రజలు జాగ్రత్తలు పాటించకపోతే పెద్ద మొత్తంలో ఆర్థిక నష్టం వాటిల్లే అవకాశం ఉందని, బ్యాంకులు ఎప్పుడూ ఫోన్ లేదా సందేశం ద్వారా వ్యక్తిగత వివరాలు అడగవు. అలాంటి కాల్స్ వస్తే వెంటనే కాల్ను డిస్కనెక్ట్ చేసి, 1930 హెల్ప్లైన్ నంబర్కి సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ సూచించారు.అంతేకాకుండా, అధికారిక యాప్‌లు, వెబ్‌సైట్ల ద్వారానే బ్యాంకింగ్ లావాదేవీలు చేయాలి అని అనుమానాస్పద లింకులు, ఫేక్ యాప్‌లకు దూరంగా ఉండాలని సూచించారు.

## పేదింటి సొంతింటి కల నెరవేరుతుంది

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రభాతవార్త కోనరావుపేట:



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదింటి సొంతింటి కల నెరవేరుతుందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండల మండల కేంద్రంలో నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న ఎనగంటి వాణి ఇంటికి వెళ్లి నూతన వస్త్రాలను అందజేశారు 10 ఏళ్లుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. బి ఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని పేదలను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదవారి సొంతింటి కల నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరోజు పాషా ఏం సి చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య మండల యూత్ అధ్యక్షులు బండి ప్రభాకర్ నాయకులు మాందల లింబయ్య. రమేష్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి. మాజీ ఎంపీపీ శంకర్ గౌడ్. రాస రవీందర్ రెడ్డి ముదం ప్రదీప్.బోయిని లింబయ్య. దుర్ల నారాయణ ముధం సత్యం తదితరులు పాల్గొన్నారు

## చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిందాం

ప్రభాతవార్త కోనరావుపేట:



చాకలి ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించాలని బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు శుక్రవారం మండలంలోని సుద్దాల గ్రామంలో సాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రజకారులతో భూమి కోసం పేద వర్గాల కోసం సాయుధ పోరాటంలో ఆమె చేసిన సేవలు మరువలేని అని అలాంటి మహనీయురాలి జయంతి జరుపుకోవడం సంతోషకరమని అన్నారు ఈ కార్యక్రమం..మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, గ్రామ నాయకులు కచ్చకాయల మహేష్, సుమన్, ప్రదీప్, అన్వేష్, అభి, మంతెన సంతోష్, గోపు పర్శరాములు, గంగాధర్, రజక సంఘం నాయకులు మల్లేశం వలువల రవి, రమేష్, నాయకులు ఉప్పుల ఆంజనేయులు కాదాసు నరసయ్య, కాదాసు అంజయ్య, మాసం బాబు, రాకేష్, ఎర్రబెల్లి నాగరాజు, మాసం సురేష్, సుంకరి మల్లేశం, చిలవేరి కిషన్, అలవాల తిరుపతి, రమేష్ రజక సంఘ కుల సంఘం సభ్యులు యూత్ సంఘం సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## ఈ నెల 29న కార్మికుల ఖాతాల్లో సింగరేణి లాభాల వాటా జమా

ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెల 29న కార్మికుల ఖాతాల్లో సింగరేణి లాభాల వాటా జమా కానుందని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి కార్మికులకు 34శాతం లాభాల వాటా, కాంట్రాక్టు కార్మికులకు రూ.5500 బోనస్ ఈ నెల 22న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, అయితే ఎప్పుడు కార్మికుల ఖాతాలలో జమా చేస్తారనే విషయంపై యాజమాన్యం స్పష్టత ఇవ్వలేదని, కోల్‌కత్తాలో జరిగిన పిఎల్ఆర్ సమావేశం ముగించుకుని వెంటనే హుటాహుటిన హైదరాబాద్‌లో సింగరేణి సిఅండ్ఎండి బలరాం నాయక్‌ని కలిసి వెంటనే దీనికి సంబంధించిన సర్క్యులర్ ఇంకా చెల్లింపు తేదీ ప్రకటించాలని ఒత్తిడి చేయగా, రేపు, మరుసటి రోజు బ్యాంకు సెలవు దినాలు కావటం వల్ల ఈ నెల 29న సోమవారం చెల్లింపు చేయనున్నట్లు తెలిపారని పేర్కొన్నారు. అదేవిధంగా దీపావళి బోనస్ దీపావళి బోనస్ 1లక్ష 3వేల రూపాయలు రానుందని తెలిపారు.

### హత్య కేసు నిందితుడి అరెస్ట్ తక్కువ సమయంలో పట్టుకునందుకు టౌన్ పోలీస్ బృందాన్ని అభినందించిన ఎస్ డి పి ఓ రఘు చందర్

నిందితుడిని రిమాండ్ కు తరలింపు పట్టణ ఇన్స్పెక్టర్ కరుణాకర్

ఎస్ఐ లు రవికిరణ్, కుమారస్వామి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల పట్టణంలోని నిజామాబాద్ రోడ్డులో గల స్వప్న బార్ లో జరిగిన హత్య కేసులో నిందితుడిగా ఉన్న చరణ్జిత్ సింగ్ అను వ్యక్తిని శుక్రవారం హస్నాబాద్ శివారులోని శివాజీ ఇసుక డంపు దగ్గర పట్టుకుని పూర్తి విచారణ జరిపి అతడిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించనైనది అని జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ కరుణాకర్ శుక్రవారం తెలియపరిచారు. నిందితుడిని అతి తక్కువ సమయంలో పట్టుకొని అరెస్టు చేసినందుకు జగిత్యాల ఎస్ డి పి ఓ రఘు చందర్ జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్ఐ లు రవికిరణ్, కుమారస్వామి, సిబ్బందిని అభినందించారు

## నైజాం సర్కార్ , రజాకార్ల ఆకృత్యాలను ఎదిరించిన వీర వనిత

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నైజాం సర్కార్ , రజాకారుల ఆకృత్యాలను ఎదిరించి నిరుపేదల హక్కుల కోసం పోరాడిన వీర వనిత సాకలి ఐలమ్మ అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని మంచినీటి బావి సమీపంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు ఎస్సి ఎస్టీ మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి లు నివాళులు అర్పించారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.ఆనాడు హైదరాబాద్ రాష్ట్రంలో నైజాం సర్కార్ రజాకర్ల నిరంకుశత్వాన్ని ఎదిరించి పోరాడినటువంటి వీర మహిళ చాకలి ఐలమ్మనాడు నైజాం ప్రభుత్వంలో రజాకర్ల దాడులు అరాచకాలు ఒకవైపు ఉంటే వారికి అండగా నిలిచే భూస్వామ్య వర్గాలు వారు కూడా సమాజంలోని నిరుపేద వర్గాలు దళితులు బలహీన వర్గాలు అల్ప సంఖ్య వర్గాలు అందరిపై దాడులు చేసే అటువంటివారుభూస్వాముల చేతిలో ఉండే అటువంటి వేలాది ఎకరాలు సాగు చేసేది నిరుపేద వర్గాలైనా ఆ భూమిపై ఆధిపత్యం భూస్వామ్య వర్గాలకు ఉండడంతోని చేసిన కష్టానికి కూలి కూడా గిట్టుబాటు అయ్యేది కాదుఅటువంటి పరిస్థితులలో చాకలి ఐలమ్మ నిరుపేద వర్గాల పక్షాన అండగా నిలిచి ఎవరైతే చేస్తారో హక్కులు కల్పించ చేయబడాలి అనే నినాదం తోని భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేపట్టినటువంటి వీర వనిత చాకలి ఐలమ్మ అని చెప్పక తప్పదుఅటువంటి రజకబిడ్డ చాకలి ఐలమ్మ నేడు మన మధ్యలో లేకున్నప్పటికీ పోరాట స్ఫూర్తి తెలంగాణకు ఆనాటి నుండే వచ్చిందిహిందూ సమాజంలో రజకుల పాత్ర గొప్పది ఏ శుభకార్యం అయినా రజక సోదరి సోదరుల పాత్ర ప్రాధాన్యం అయినది మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నివాళులు అర్పించడం అర్పిస్తున్న రజక సోదరుల అభ్యున్నతికి పాటుపడాలని ప్రభుత్వ పథకాల అమలులో రజక సోదరులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు...ప్రభుత్వం రజకుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించడంతోపాటు రజకుల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రజక కుల సంఘ సభ్యులు కాంగ్రెస్ నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు...

## వైభవంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు..

### మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం..

మానకొండూర్, ప్రభాతవార్త:
మానకొండూర్ మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామంలో శుక్రవారం



దసరా శరన్నవరాత్రోత్స వాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పచ్చునూర్ యాదవ నగర్ లో ప్రతిష్టాపించిన దుర్గామాత మండపంలో లయన్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పురోహితులు సంతోష్ శర్మ పూజలు నిర్వహించారు. అమ్మవారి మాలదరణ ధరించిన స్వాములు, భక్తులు, గ్రామ ప్రజలు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షుడు కందిరాజిరెడ్డి, పుసాలా రవి, గోపు రాంరెడ్డి, రిసీవర్ధన్, నిలవేణి రాములు, మేకల సంపత్, కాంగ్రెస్ నేత కనకం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## కొండపలకల లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :
మండల పరిధిలోని కొండపలకల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరని నిప్పు కనిక తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. పెత్తందారు అణిచివేతను వ్యతిరేకిస్తూ పోరాటం చేపట్టిన మహనీయురాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మాజీ అధ్యక్షులు శాతరాజు సంపత్, శాతరాజు మొండయ్య, గట్టు శ్రీధర్, శాతరాజు శ్రీనివాస్, నల్గొండ రాములు, సాదినేని సుధాకర్, వాసాల భానుచందర్, కొలిపాక రాయమల్లు, ఇజ్జగిరి రాజా వీరు, దాసరి శ్రీనివాస్, దానివేని కొమురయ్య, గట్టు లక్ష్మయ్య, మీరాల మొం డయ్య , గట్టు రమేష్, దూలం కనకయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో గోదాం నిర్మాణానికి కృషి చైర్మన్ జంగ వెంకటరమణా రెడ్డి

చిగురుమామిడి, ప్రభాత వార్త:
చిగురుమామిడి మండల సహకార సంఘం అర్ధ వార్షిక మహాసభ సింగిల్విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం రోజున నిర్వహించడం జరిగింది. తమ, పాలకవర్గం పదవీ కాలం, కాలపరిమితి పెంచిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ప్రభుత్వానికి సభలో ధన్యవాదములు తెలిపారు. అనంతరం మహా జన సభలో సంఘం కార్యనిర్వహణ అధికారి కాటం నర్సయ్య అర్ధ వార్షిక నివేదికను సభకు వివరించారు. దానికి సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ సంఘం పరిధిలో సభ్యులకు 10 కోట్ల 18 లక్షల 37వేల రూపాయలను క్రాప్ లోన్, 3 కోట్ల 35 లక్షల 49 వేల




రూపాయల దీర్ఘకాలిక, కర్షక మిత్ర లోన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అర్హులైన సభ్యులందరు సంస్థలో లోన్ తీసుకొని వారు ఆర్థిక అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి కూడా పాటుపడాలని కోరారు. గత యాసంగి సీజన్లో సంఘ పరిధిలోని 8 కొనుగోలు కేంద్రాలైన గ్రామాలలో మొత్తం 1 లక్ష 33 వేయిల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు. చిగురుమామిడి మండల పరిధిలో స్థలం కేటాయించి గోదాం నిర్మాణానికి సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు. చిగురుమామిడి, ఇందుర్తి, రేకొండ సెంటర్ ల ద్వారా రైతులకు ఎరువులను అందించడం జరిగింది. చనిపోయిన సభ్యుల పేర్లను తొలగించుటకు తీర్మాణం చేశారు. ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సభ్యత్వం కూడా తీసుకోవాలన్నారు. స్థానిక నిల్వలు చేసుకోవటానికి గోదాం కొరత కారణంగా రైతులు పడుతున్న ఇబ్బందులు త్వరలోనే తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు కరివేద మహేందర్ రెడ్డి, తాళ్ళపెల్లి తిరుపతి, కూతురు రవీందర్ రెడ్డి, పోతరవేని శ్రీనివాస్, చాడ శ్రీధర్ రెడ్డి, పేరాల లక్ష్మి, బండి లక్ష్మి, సంఘ సెక్రెటరీ కాటం నర్సయ్య, సంఘ సిబ్బంది శ్రీనివాస్, కుమారస్వామి, లింగయ్య, పవన్, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన షేక్ యాకూబ్ నాగారం

సెప్టెంబర్ 26 ప్రభాత వార్త.
నాగారం మండలానికి నూతన ఎస్సైగా షేక్ యాకుబ్ శుక్రవారం



బాధ్యతలు స్వీకరించారు ఈయన గతంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్పీ ఆఫీసులో క్రైమ్ బ్యూరో అధికారిగా పనిచేశారు ఇక్కడ పనిచేసిన ఎస్సై అయిలయ్య బదిలీపై ఎస్పీ ఆఫీసుకు అటాచ్ అయినారు అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై షేక్ యాకుబ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## పెన్షన్ పట్టు.. ఇంటి పన్ను కట్టు...

### బలవంతంగా వృద్ధుల నుండి ఇంటి పన్ను వసూల్..

### లబో దిబో మంటున్న వృద్ధులు..

మానకొండూర్, ప్రభాతవార్త :
దసరా పండగకీ పింఛన్లు, ఆసరాగా నిలుస్తుందని గంపడు ఆశతో ఉన్న వారికి అధికారులు ఇబ్బందులకు గురి చేశారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఆసరా పింఛన్ తీసుకున్న వృద్ధుల నుండి ఇంటి పన్ను పేరిట బలవంతముగా ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బందితో కలిసి వసూలు చేసిన ఘటన మానకొండూరు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. లక్ష్మీపూర్ గ్రామంలోని బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రభుత్వం ప్రతి నెల అందించే ఆసరా పింఛన్లు, గ్రామ తపాలా కార్యాలయం ద్వారా వృద్ధులు పింఛన్లు తీసుకుంటున్నారు. లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గత కొద్ది మాసాలుగా తపాల కార్యాలయ సిబ్బంది వృద్ధులకు పెన్షన్లను అందిస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో పెన్షన్లు అందుకుంటున్న వృద్ధుల నుండి గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బందితో కలిసి ఇంటి పన్ను పేరుతో బలవంతంగా మా నుండి డబ్బులు వసూలు చేపట్టారని ఆరోపిస్తున్నారు. దసరా పండుగను కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా జరుపుకుందాం అనుకున్న వృద్ధుల ఆశలు అడియాశలయ్యాయి. పెన్షన్ దసరా పండుగ పూట వచ్చే పెన్షన్ ల నుండి




ఇంటి పన్నుల పేర పెన్షన్ కట్ చేయడం ఏంటని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ డబ్బులతో పన్నులు కడితే పండగ పూట పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వృద్ధులు లబోదిబోమంటూ మొరపెట్టుకున్న వినకుండా పెన్షన్ డబ్బులతో బలవంతంగా ఇంటి పన్నులు కట్టించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎప్పుడు లేని



విధంగా దసరా పండుగ పూట ఇంటి పన్ను పేరుతో మా వృద్ధుల పెన్షన్లను వసూలు చేయవద్దని మొరపెట్టుకున్న ఆ అధికారి కనికరించలేదని దుఃఖంతో విన్నపించారు. మా గ్రామ పంచాయతీ సిబ్బందికి పండుగ పూట జీతాలు నేను ఎక్కడ నుండి ఇవ్వాలంటూ అందుకే వసూలు చేస్తున్నామని అధికారి చెప్పుకొచ్చారు. ఇంటి పన్నులు కోసం జి పి సిబ్బంది ఇంటింటా తిరుగుతూ వసూలు చేపట్టాలి తప్ప, గ్రామపంచాయతీ కార్యాలయంలో అందించే ఆసరా పింఛన్లను ఇంటి పన్ను పేరుతో బలవంతంగా అధికారి వసూలు చేయడం ఏమిటి అని ఇంత జరుగుతున్న మండల అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇదే విషయంపై మండల ఎంపీడీవో వరలక్ష్మిని ప్రభాతవార్త వివరణ కోరగా ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లను ఇంటి పన్ను పేరుతో వసూలు చేసినట్లు ఆధారాలుంటే విచారణ చేపట్టి అధికారిపై చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.

## దుర్గా దేవి కి భక్తుల ప్రత్యేక పూజలు

వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతిష్టించిన దుర్గాదేవికి శుక్రవారం నవరాత్రులలో భాగంగా దీక్ష భక్తుడు వేణు గోపి ఆధ్వర్యంలో భక్తులు మోటం వెంకటేష్, రాయిశెట్టి కుమార్, దాసారపు రాధాకృష్ణ, దాసారపు రాజేందర్ లతో భక్తులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, లలిత అవతారం నిర్వహించారు.



## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

నూతనకల్.సెప్టెంబర్ 26.. ప్రభాతవార్త..
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని మండల వైద్యాధికారి డాక్టర్ కీసర ఆశ్రీత రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఒకచోట చేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లిఖిత్ సిహెచ్ఓ చరణ్ నాయక్ సూపర్వైజర్ చిన్ని వైద్య సిబ్బంది ఆశాలు కార్యకర్తలు తదితరులున్నారు.

# కాంగ్రెస్ హయాంలో అంతటా దోపిడే

**-- జీఎస్టీ తగ్గింపు వల్ల వ్యాపారాలు, కొనుగోళ్లు పెరిగాయి**

**-- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ హయాంలో అంతటా దోపిడే జరిగేదని, పన్నులు, ద్రవ్యోల్బణం రెండూ ఆకాశాన్ని తాకేవని, మోదీ ప్రభుత్వం మాత్రం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుందని, పేద, మధ్య తరగతి ప్రజలకు రైతాంగానికి ఊరట కలిగించేలా జీఎస్టీ పై నరేంద్ర మోదీ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ లో స్థానిక ట్రాక్టర్ షో రూమ్ లో శ్రీకాంత్ అనే వినియోదారుడు కొనుగోలు చేసిన నూతన ట్రాక్టర్ ను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి చేతుల మీదుగా అందించారు. అంతకు ముందు జమ్మికుంట రోడ్ లో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా జరగగా ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుండి అమల్లోకి వచ్చిన జీఎస్టీ తగ్గింపు వల్ల వ్యాపారాలు, కొనుగోళ్లు పుంజుకున్నాయన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం గూడ్స్ సర్వీస్ టాక్స్ (జీఎస్టీ)ని సులభతరం చేస్తూ, పన్నుల భారాన్ని తగ్గించి పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే అద్భుత నిర్ణయం తీసుకుందన్నారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయన్నారు. ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వం నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదన్నారు. పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తూ, పేద కుటుంబాల రోజువారి ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా ముందుకు కొనసాగుతుందన్నారు. ప్రధాని మోదీ నిజాయితీ గల పాలన వల్లే జీఎస్టీ తగ్గింపు నిర్ణయం సాధ్యమైందన్నారు. దేశవ్యాప్తంగా మౌళిక సదుపాయాలు, రోడ్లు, రైల్వేలు, ఎయిర్‌పోర్టులు, డిజిటల్ సదుపాయాల్లో వేగంగా అభివృద్ధి జరిగేలా నరేంద్ర మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకొని ముందు కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో భారమైన పన్నులతో ప్రజలు అల్లాడిపోతున్నారని, అటు తెలంగాణలోనూ, ఇతర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ ప్రజలపై ట్యాక్స్‌లు విపరీతంగా వేస్తున్నారన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు, ఇంధన ధరలు పెంపు, మద్యం ధరలు పెంపు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంపు, బస్సు చార్జీలు పెంపు ఇలా అన్ని సామాన్యుడి జీవితాన్ని మరింత కష్టతరం చేస్తున్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, రైతులు, ఉద్యోగులు నిరాశ చెందుతున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మండల అధ్యక్షులు రాముల కుమార్, బిజెపి సీనియర్ నాయకులు నల్ల సుమన్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, పారుపల్లి కొండల్ రెడ్డి, తూర్పాటి రాజశేఖర్, మహేష్, రావుల పున్నం, పోచంపల్లి సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.





## బల్మూరి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ, టిపిసిసి ఉపాధ్యక్షులు బల్మూరి వెంకట్ నాయకత్వంలో మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన 15 మంది వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి వెంకట్ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమలాపూర్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ దేశని ఐలయ్య, ఇల్లంతకుంట దేవాలయ డైరెక్టర్ రిక్కల నారాయణ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూడ శ్రీకాంత్, ఎన్ఎస్‌యుఐ హుజురాబాద్ ఇంచార్జీ బోయిని హనుమాన్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు బొంకూరి కుమార్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుమ్మరి ప్రశాంత్, కానిపర్తి మాజీ సర్పంచ్ మాట్లా రవీందర్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు కొత్త ఉత్సాహంతో పార్టీ కోసం కృషి చేస్తామని తెలిపారు. బల్మూరి నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని వారు తెలిపారు.



## కమలాపూర్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు కమలాపూర్‌లో మండల రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గొని చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి మహిళ అన్యాయాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ ఉద్యమ చరిత్రలో ఐలమ్మ కీలక పాత్రను కొనియాడారు. ఈ సందర్భంగా కమలాపూర్ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ అన్యాయాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు బల్మూరి వెంకట్, హుజురాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్, మాజీ బిజెపి మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, రజక సంఘం జిల్లా కార్యదర్శి కొడపాక రవీందర్, హుజురాబాద్ డివిజన్ కార్యదర్శి వైనాల సాంబయ్య, కమలాపూర్ రజక సంఘం మండల అధ్యక్షుడు మిల్కూరి విజయ్, రజకులు చంద్రమౌళి, రాకేష్, సురేష్, శంకర్, కొమురయ్య, తిరుపతి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల నియమావళి పై శిక్షణ

**-- ఎంపిడివో బాబు**

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక పై స్థానిక ఎన్నికల నిర్వహణ నిమిత్తం ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ, నియమావళి, సిబ్బంది విధుల గురించి పిఓలు, ఏపీవోలు, ఆర్వోలు, ఏఆర్ఓలకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా తరగతిలో డిఎల్పిఓ గంగా భవాని, ఎంఈఓ కే. శ్రీధర్, ఉ పా ధ్యా య లు, ఉపాధ్యాయినిలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా చూడాలని సూచించారు. ఎన్నికల విధివిధానాలు, నియమ నిబంధనలను సిబ్బందికి వివరించారు. ఎన్నికల నిర్వహణలో సిబ్బంది కీలకపాత్ర పోషించాలని, నిబంధనలను పాటిస్తూ ఎలాంటి అవకతవకలు లేకుండా చూడాలని సూచించారు. శిక్షణ తర్వాత సిబ్బందికి సందేహాలను నివృత్తి చేసేందుకు అవకాశం కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఎల్పిఓ గంగా భవాని, ఎంఈఓ కే. శ్రీధర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఎన్నికల్లో పాల్గొనే సిబ్బంది పాల్గొన్నారు.



## తల్లిదండ్రులతో అధ్యాపకుల సమావేశం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆదేశానుసారం శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులతో అధ్యాకులు ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి నాణ్యమైన విద్య ను అందించాడని చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటడానికి ఫిజిక్స్ వారి ఖాన్ అకాడమీ, క్లాట్ ద్వారా శిక్షణ అందించ బడుతు ందన్నారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉండడానికి వారానికి ఒకసారి స్పోర్ట్స్, గేమ్స్ తో పాటు హెల్ప్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందన్నారు. కళాశాలలో మౌళిక వసతుల కల్పనతో పాటు మరమ్మతులకు 5 లక్షల 30 వేలు మంజూరైనందున అందులో భాగంగా పది వేలు విలువ గల మెటీరియల్ కొనుగోలు చేసినట్లు తెలిపారు.

**-- ముందస్తు సద్దుల బతుకమ్మ వేడుకలు...**



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళలు తెలంగాణలో నిర్వహి ంచుకుని అతి పెద్ద వేడుకను శుక్రవారం ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి ఆధ్వర్యంలో అధ్యాపకులు విద్యార్థినీలు కలిసి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకుడు భాస్కర్ తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలో పలువురికి అవార్డుల అందజేత

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఇటీవల జనగాం జిల్లా పాలకుర్తిలో జరిగిన తెలంగాణ స్థాయి బ్లాక్ బెల్ట్ శిక్షణ శిబిరానికి ఇండియన్ గ్రాండ్ మాస్టర్ హస్సన్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరంలో హుజురాబాద్ కు చెందిన వారు ప్రతిభ కనబరచారని రాష్ట్ర కరాటే ఉపాధ్యక్షులు, కరాటే మాస్టర్ భూసారపు బాపురావు తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగిన కరాటే శిక్షణా శిబిరంలో బ్లాక్ బెల్ట్ విభాగంలో హుజురాబాద్ కు చెందిన రొంటాల రాజ్ కుమార్, జూనియర్స్ విభాగం నుండి ఎలిగేటి రిషిక లు ప్రతిభ కనబరచారని తెలిపారు. రాజ్ కుమార్ బ్లాక్ బెల్ట్ ఐదవ డాన్ సాధించగా, కుమితి కట్టస్ వెపన్ లో రిషిక అత్యుత్తమ ప్రతిభ కనపరచగా వారికి ఇండియన్ గ్రాండ్ మాస్టర్ హసన్ ఇస్మాయిల్, సినీ హీరో సుమన్ లు బెల్ట్ లు ప్రధానం చేశారని ఆయన అన్నారు. హుజురాబాద్ విద్యార్థులు బ్లాక్ బెల్టులు సాధించడం పట్ల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి. ప్రణవ్ బాబు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, నాగార్జున పాల డైరీ డైరెక్టర్ పుల్లూరి గణేష్ రావు లు హర్షం వ్యక్తం చేశారు.

